

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శనివారం 20 సెప్టెంబర్ 2025




# చంద్రగిరిలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

**రెడ్డివారి పల్లిలో రాత్రి, పగలు తేడా లేకుండా కొనసాగుతున్న అక్రమ రవాణా**



**ట్రాక్టర్ కింద పడుకుని నిరసన తెలుపుతున్న గ్రామస్తులు**

**అడ్డుకున్న గ్రామస్తులపై తిరగబడుతున్నారని డయల్ 100కు ఫోన్ చేసి ఫిర్యాదు**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండలంలో ఇసుక మాఫియా రెచ్చిపోతున్నారు. దోసుకున్నోడికి దోచుకున్నంత అన్నట్లుగా ముందుకు పోతున్నది. అడ్డొచ్చే వారిపై నిర్లక్ష్యంగా దాడి చేస్తున్నారు. రాత్రిపూట శబ్దాలతో గ్రామాల్లో ప్రజలు నిద్రలేక అవస్థలు పడుతున్న ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ఇసుక మాఫియాపై చర్యలు తీసుకున్న దాఖలు కనబడడం లేదు. దీంతో ఆగ్రహించిన రెడ్డివారిపల్లి గ్రామస్తులు నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు. ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం రెడ్డివారి పల్లెలో గ్రామస్తులు ఆందోళనకు దిగి అక్రమ ఇసుక రవాణానునిలిపివేయాలంటూ డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం రెడ్డివారిపల్లికి చెందిన గ్రామస్తులు ఇసుక ట్రాక్టర్ టైర్ కింద పడుకొని ఆందోళన చేశారు. వెంటనే ఇసుక అక్రమరవాణాను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటున్నవారిపై ఇసుక మాఫియా దాడికి పాల్పడుతున్నట్లు ఆందోళనకారులు వాపోతున్నారు. రాత్రిపూట ట్రాక్టర్‌శబ్దాలతో నిద్రలేకుండా పోతున్నదని ఆందోళనకారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళనకారులకు ఇసుక మాఫియాకు వాగ్వివాదం నెలకుంది. జేసీబీ యంత్రాలతో ఇసుకను ట్రాక్టర్లు



మిగతా 2లో

## బ్రహ్మోత్సవాలు విజయవంతం చేసిన వారికి కృత్ఞతలు

**ఆలయ ఈఓ పెంచల కిషోర్**



**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరరద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో గత అగస్థు 27 వతేది బుధవారం నుంచి సెప్టెంబర్ 16 వతేది మంగళవారం వరకు అంటే 21 రోజులు పాటు అత్యంత వైభవంగా జరిగిన స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చెసిన అధికారులు కు ఆలయ ఈవో పెంచల కిషోర్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గ కుండా విజయవంతం చేయడానికి పలుశాఖ అధికార్లు ను నియమించి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఎప్పటి కప్పుడు పర్యవేక్షించి విజయవంతానికి సలహాలు సూచనలు ఇచ్చి సాహకరించిన చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వారికి, బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అవాంచనీయ సంఘట నలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా భారీ పోలీసు బందో బస్తు నిర్వహించిన చిత్తూరు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు అధికారి మణికంఠ చెందోలు వారికి కృతజ్ఞతలు ఆలయ ఈఓ తెలిపారు. ఆలయ అభివృద్ధితో పాటు స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అందుబాటులో ఉంది అన్నివిధాల సహాయ సహకారాలు అందించి పలురకాల సలహాలు సూచనలు ఇచ్చి విజయ వంతానికి కృషి చేసిన పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీ మోహన్ వారికి ఆలయ ఈవో పెంచల కిషోర్ ప్రత్యేక అభినందనలు తెలియ జేశారు. అలాగే స్వామి వారి బ్రహ్మోత్సవాల విజయ వంతానికి సకరించిన ఆలయ ఉభయదార్లుకు, ఆలయ అధికారులకు, ఆలయ సిబ్బందికి, పలు కళాకారుల బృందాల కు ఆలయ ఈఓ అభినందనలు తెలియజేశారు.

# శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాల జాతీయ ఫార్మాకోవిజిలెన్స్ వారోత్సవం

**తిరుపతి బ్యూరో మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాల , ఫార్మకాలజీ విభాగంలోని మానిటరింగ్ సెంటర్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి 23, 2025 వరకు 5వ జాతీయ ఫార్మాకోవిజిలెన్స్ వారోత్సవాళ్లను జరుపుకుంటోంది. ఈ కార్యక్రమం ఫార్మాకోవిజిలెన్స్ ప్రోగ్రామ్ ఆఫ్ ఇండియా నేషనల్ కోఆర్డినేషన్ సెంటర్-ఇండియన్ ఫార్మాకోపోయియా కమిషన్, భారత ప్రభుత్వం ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జరుగుతోంది. ఈ సంవత్సరం థీమ్ మీ భద్రత కేవలం ఒక క్లిక్ దూరంలో నివేదించండి. ఆరోగ్య వృత్తి నిపుణులు, విద్యార్థులు, ప్రజల్లో ఔషధాల వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను గుర్తించి నివేదించడంలో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యం సెప్టెంబర్ 17న ఈ వారోత్సవాన్ని డా. జి.రవి ప్రభు, ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు ప్రిన్సిపాల్ , ప్రారంభించారు ,ఆరోగ్య వృత్తి నిపుణుల కోసం సెన్సిటైజేషన్ కార్యక్రమాలు, అలాగే పేషెంట్లు కేర్ గివర్స్ కోసం పోస్టర్ ప్రదర్శనలు, తెలుగు పాంప్లెట్‌ల పంపిణీ చేశారు. ఈ వారోత్సవంలో ప్రధాన ఆకర్షణ సెప్టెంబర్ 19న జరిగిన ప్రజా అవగాహన కార్యక్రమం. ఇందులో ర్యాలీ ఎస్వీ వైద్య కళాశాల ప్రధాన గేటు నుంచి భువన విజయమ్ ఆడిటోరియం మీదుగా శిశువైద్య విభాగం వరకు నిర్వహించబడింది. డా. జి.రవిప్రభు రోగిఔషధ భద్రత ప్రాముఖ్యతను వివరించారు. ప్రొఫెసర్ డా.యు.భారతి, మాట్లాడుతూ వారంతా ప్రజలకు ఆరోగ్య సిబ్బందికి మందుల వాడకంలో జాగ్రత్తలు, అలాగే టోల్ ఫ్రీ నంబర్ 1800-180-3024 ద్వారా నివేదించడం ఎంతముఖ్యమో అవగాహన కల్పిస్తుందని తెలిపారు. డా.వై.లక్ష్మి, ఫార్మకాలజీ ప్రొఫెసర్, డిప్యూటీ కోఆర్డినేటర్, ఫార్మాకోవిజిలెన్స్ ప్రాముఖ్యతను వివరించారు ,రోగి భద్రతపై ప్రజా ప్రసంగాలు, నినాదాల ప్రతిధ్వనులు, అవగాహన పత్రికల పంపిణీ నిర్వహించారు. ఎస్‌వి వైద్య కళాశాల వైద్య అధ్యాపకులు విద్యార్థులు, ఎస్వీ వైద్య కళాశాల లో వ్యాసరచన, ఇ-పోస్టర్ ప్రదర్శన, డ్రాయింగ్ పోటీలు కూడా థీమ్ మీ భద్రత కేవలం ఒక క్లిక్



మిగతా 2లో

## కాణిపాకం గణనాథుని హుండీ ఆదాయం రూ.2.39కోట్లు



**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ది వినాయక స్వామి వారి హుండీ కానుకలను స్వామివారి ఆస్థాన మండపం లో శుక్రవారం ఉదయం లెక్కించగా 2 కోట్ల 39 లక్షలు 9,202 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ తెలిపారు. అందులో బంగారు 54 గ్రాములు, వెండి ,1 కిలో ల 910 గ్రాములు , గో సంరక్షణ హుండీ ద్వారా 29,485 రూపాయలు, నిత్యాన్నదాన పథకం ద్వారా 67,33,9 వేల రూపాయలు, యుఎస్ఏ 157 డాలర్లు, యుఎఇ 572 దీరామ్స్, ఈఆర్ఓ 5, ఇంగ్లాండ్ 15 పౌండ్స్, కెనడా 280, డాలర్లు, ఆస్ట్రేలియా 20 డాలర్స్, మలిషియా 52 రింగిట్స్ సింగపూర్ 12 డాలర్స్, వంటి ఆదాయం 30 రోజులకు వచ్చినట్లు ఈవో కె.పెంచలకిషోర్ వివరించారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం లో డీఈఓ సాగర్ బాబు, చిత్తూరు జిల్లా అసిస్టెంట్ కమీషనర్ ఎఈఓలు రవీంద్ర బాబు,ఎస్వీ కృష్ణా రెడ్డి, హరి మాధవ రెడ్డి, పర్యవేక్షకులు, సిఎఫ్ఓ నాగేశ్వర్‌రావు, కోదండపాణి, శ్రీధర్‌బాబు, హుండీ ఇన్ స్పెక్టర్, సుబ్రమణ్యంనాయుడు, సేవకులు, హొూంగార్డులు, ఆలయ సిబ్బందితోపాటు కాణిపాకం యూనియన్ బ్యాంక్ శాఖ అధికార్లు పాల్గొన్నార ని ఆలయ ఈవోకె.పెంచల కిషోర్ పేర్కొన్నారు.

## రేషన్ బియ్యం వ్యాపారస్తులుగా మారిన రేషన్ షాపు డీలర్లు

**పట్టించుకోని అధికారులు**

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రేషన్‌షాపుల డీలర్లు రూ.2కు అక్కడ ఉన్న లబ్దిదారులకు పంపిణీ చేస్తే అదే బియ్యాన్ని రేషన్ మాఫియా రూ.15లకు కొనుగోలు చేసి

మిగతా 2లో



## కాణిపాకం ఆలయ అన్నదాన సేవకు కూరగాయలు వితరణ

**శాంతిపురం మేజర్‌న్యూస్:** కాణిపాక ఆలయ నిత్యకైంకర్యమైన అన్నదాన సేవా కార్యక్రమానికి మండల జిల్లా పరిషత్ సభ్యులు ఎస్.శ్రీనివాసులు శుక్రవారం కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దేవాలయానికి 2 టన్నుల కూరగాయలు వితరణగా అందించారు. పాత్రికేయులతో జడ్పీటిసి ఎస్.శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్నదాన సేవా కార్యక్రమానికి అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కూరగాయల వితరణ ద్వారా వరసిద్ధి వినాయక స్వామి కరుణా కటాక్షాలు రాష్ట్ర ప్రజలకు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ జడ్పిటిసి శ్రీనివాసులు వారి సతీమణి కుటుంబ సభ్యులు భక్తాదులు పాల్గొన్నారు.



## ఎస్టీలకు జనన ధ్రువీకరణ పత్రాలు అందజేత

**చిత్తూరు కార్పొరేషన్ మేజర్‌న్యూస్:** నగర పాలక పరిధిలో మాపాక్షి డివిజన్, శేషాచలపురం ఎస్టి కాలనీలో పలువురు చిన్నారులు, విద్యార్థులకు జనన ధ్రువీకరణ పత్రాలను కమిషనర్ పి.నరసింహప్రసాద్ అందించారు. ఎస్టీల సమగ్ర అభివృద్ధి చర్యల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు.. శేషాచలపురం ఎస్టీ కాలనీలో పలువురు విద్యార్థులకు, చిన్నారులకు శుక్రవారం సాయంత్రం నగరపాలక కార్యాలయానికి రప్పించి వారి తల్లిదండ్రులకు జనన ధ్రువీకరణ పత్రాలను అందించారు. జనన ధ్రువీకరణ పత్రాలు ఆధారంగా పిల్లలు, విద్యార్థులకు ఆధార్ నమోదుకు చర్యలు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా.పి.లోకేష్, ఎఎస్ఓ కరుణాకర్ పాల్గొన్నారు.



## బీసీలు రాజకీయంగా, సామాజికంగా చైతన్యవంతులు కావాలి

**పుంగనూరు మేజర్‌న్యూస్:** పట్టణంలోని ట్రావెల్స్ బంగ్లాలో శుక్రవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా బీసీ నాయకులతో టి.కృష్ణమూర్తి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం నందు బీసీ సామాజిక వర్గాలకు కుల బంధు వులకు ఏర్పడిన సమస్యల పైన ప్రభుత్వానికి నివేదించాలని, బీసీ సంక్షేమ సంఘం జేవీసీ కమిటీని ఏర్పాటుతో బీసీలకు భావ ప్రకటన స్వేచ్ఛను కోల్పోయమని గత ప్రభుత్వంలో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొన్నామని ,తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోఅద్దాల నాగరాజ,నారాయణస్వామి, రాయలసీమ కోర్ కమిటీమెంబర్ పునర్, నియోజకవర్గ అధ్యక్షులు కోదాడ నరసింహులు, ఆంధ్ర రాష్ట్ర రవాణా అధ్యక్షులు మేకల విజయ్‌కుమార్, జై వి నాగరాజ, బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు చిట్టెమ్మ, అధ్యక్షురాలు ప్రతిభ, మైనార్టీ షబానా, బీకే కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు ఓ రెడ్డప్ప, నాగరాజా, బి.నారాయణస్వామి పాల్గొన్నారు.

## నీవా నది పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** విస్తారంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నగరపాలక





పరిధిలోని నీవానది పరివాహక ప్రాంతాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నగర పాలక అధికారులు, కూటమినాయకులు, మున్సిపల్ అధికారులు తేనెబండ, వీరభద్ర కాలనీ, ధర్మరాజుల గుడి తదితర ప్రాంతాల్లో నీవా నది కల్వర్టరు, వంతెనలు వద్ద చర్యలు చేపట్టారు. నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా జేసీబీతో పనులు చేపడుతున్నారు. ఎమ్మెల్యే ఆదేశాలతో వర్షాకాలం ముందుగానే నీవానదిలో పూడికతీత, మళ్లకంపలు తొలగించే పనులు పెద్ద ఎత్తున చేపట్టిన నేపథ్యంలో ప్రస్తుతం నీవా నదిలో నీటి ప్రవాహం సాఫీగా సాగుతోంది.

## ఛలో మదనపల్లి మెడికల్ కాలేజీ విజయవంతం

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరుజిల్లా వ్యాప్తంగా వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేపట్టిన ఛలో మదనపల్లి మెడికల్ కాలేజీ విజయవంతం అయిందని వైఎస్సార్సీపీ పుంగనూరు నియోజకవర్గ విద్యార్థివిభాగ అధ్యక్షులు పూజిత రెడ్డి తెలిపారు. మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం కట్టించిన మెడికల్ కాలేజీని ప్రయివేటు పరం చేయరాదని నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, తిరుపతి నియోజకవర్గం నుంచి పార్టీ సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డిల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థి సంఘం నేతలు, పార్టీ శ్రేణులు అక్కడకు చేరుకుని నిరసన తెలియజేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు బాబు బినామీలపాలు.. అన్నీ ప్రయివేటు పరం చేస్తే.. ఇంక ప్రభుత్వం ఎందుకంటూ ప్లకార్డులను పట్టుకొని ఆందోళన వ్యక్తం చేశారు.



# చంద్రగిరిలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

*(మొదటిపేజీ తరువాయి)*

టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారని తద్వారా భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని ఆందోళన కారులు వాపోయారు.

**సంఘటనా స్థలానికి చేరుకున్న చంద్రగిరి పోలీసులు....** రెడ్డివారిపల్లెలో ఇసుక మాఫియాపై జరుగుతున్న ఆందోళన కార్యక్రమంలో ఎటువంటి అవాంఛ మీ సంఘటనలు శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చంద్రగిరి సిఐ ఇమ్రాన్‌బాషా ఆదేశాల మేరకు పోలీసులు రెడ్డివారి పల్లికి వెళ్లారు. ఆందోళన చేస్తున్న వారితో చర్చించారు. ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అడ్డుకున్నారు. ఆందోళన చేస్తున్న ఆందోళనకారులతో చర్చించి వారిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఇరు వర్గాలతో పోలీసులు చర్చించారు.



**అనుమతులు ఎవరిచ్చారు....** ఇసుకను అక్రమ రవాణా చేసేందుకు అనుమతులు ఎవరిచ్చారో చెప్పాలి అంటూ రెడ్డి వారిపల్లి గ్రామస్తులు ఇసుక మాఫియా చేస్తున్న వారిని డిమాండ్ చేశారు. అనుమతి ఇచ్చిన అధికారులు ప్రజాప్రతినిధులు ఇక్కడికి రావాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. రాత్రిపూట నిద్ర లేకుండా, హారన్ ఇతర శబ్దాలతో అవస్థలు పడుతున్నామని తమకు న్యాయం చేసేంతవరకు ఆందోళన విరమించేది లేదంటూ తెలిపారు. ఎస్పీ వచ్చి అనుమతులు ఎవరిచ్చారో తమకు తెలియజేయాలని పేర్కొన్నారు. చివరకు చంద్రగిరి పోలీసులు ఆందోళనకారుల వద్ద ఫిర్యాదు తీసుకొని వారిపై చర్యలు తీసుకుంటామని సర్దిచెప్పి పంపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే ఆందోళన ఉద్ధృతం చేస్తామని రెడ్డివారిపల్లి గ్రామస్తులు పోలీసులకు తెలియజేశారు.

# శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాల జాతీయ ఫార్మాకోవిజిలెన్స్ వారోత్సవం

*(మొదటిపేజీ తరువాయి)*

దూరంలోకి నివేదించండిపై నిర్వహించారు. వీటిలో మెడికల్ అనుబంధ ఆరోగ్య శాస్త్రాల విద్యార్థులు, ఇంటర్న్ వైద్యులు, పోస్ట్‌గ్రాడ్యుయేట్లు పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. క్యాంపస్‌కి అతీతంగా, సెప్టెంబర్ 22న తిరుపతి పరిసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య సిబ్బందికి కమ్యూనిటీ స్థాయి సెన్సిటైజేషన్ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. సెప్టెంబర్ 23న వాలెడిక్టరీ ఫంక్షన్ బహుమతి ప్రదాన కార్యక్రమంతో ముగుస్తుంది. డా. జి.రవిప్రభు, అదనపు ప్రిన్సిపాల్ ముఖ్య అతిథిగా హాజరవుతారు. "ఫార్మాకోవిజిలెన్స్ కేవలం వైద్యుల బాధ్యత మాత్రమే కాదు, రోగులు కూడా తమపై ఔషధాల ప్రతికూల ప్రభావాలను సమయానికి తెలియజేయడం ద్వారా రోగి భద్రతలో భాగస్వాములు కావాలి. రోగి భద్రత అందరి బాధ్యత అని తెలిపారు.

# రేషన్ బియ్యం వ్యాపారస్తులుగా మారిన రేషన్ షాపు డీలర్లు

*(మొదటిపేజీ తరువాయి)*

ఆయా ప్రాంతాల్లో స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసుకొని రాత్రి వేళల్లో ఆ బియ్యాన్ని లారీలతో తరలించడం. దానికి అధికారులు , ప్రజాప్రతినిదుల అండదండలు పుష్కలంగా ఉండంతో వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది అన్న ఆరోపణలు లేక పోలేదు. ఇదంతా ఆలోచించిన కొంత మంది రేషన్ షాపు డీలర్లు రేషన్ బియ్యాన్ని మాకే అమ్మండి కిలో రూ.10 నుండి 15 రూపాయలకు కొనుగోలు చేయడం ప్రారంభించారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో రూ.10, పట్టణ ప్రాంతాల్లో రూ.15 నుండి రూ.18 చొప్పున కొనుగోలు చేసుకుని అక్కడే లబ్దిదారులకు ఇస్తుంటారు. అంతా సర్దుకున్న తరువాత అసలు వ్యాపారస్తులు రంగంలోకి దిగి డైరెక్ట్‌గా రేషన్‌షాపుల వద్ద నుంచే వ్యాపారస్తులు బియ్యం కొనుగోలుకు ఇచ్చిన అడ్వాన్సులు పోను మిగిలిన సొమ్ము డీలర్లకు ఇచ్చి సరుకును తీసుకు పోవడం జరుగుతుంది. ఇంత జరుగు తున్నప్పటికి ఇటు రెవిన్యూ, అటు, విజిలెన్స్ అధికారులు రేషన్ షాపులపై ఎలాంటి తనిఖీలు చేపట్టకపోవడం లేదన్న 'విమర్శలు మెండుగా వినిపిస్తున్నాయి. గతంలో రేషన్ షాపు డీలర్లు కాటాల చేతివాటం మిగిలిన బియ్యాన్ని సొమ్ము చేసుకోవాలంటే భయం ఉండేది . దొరికితే చర్యలు కూడ ఉండేవి అయితే ప్రస్తుతం ఆ పరిస్థితులు లేక పోవడంతో అంతా మా ఇష్టం మేమే కొంటాం మేమే అమ్ముతాం అన్న రీతిలో రేషన్ షాపుల ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా సంబందిత అధికారులు రేషన్ షాపులను పాతతరహాలో తనిఖీలు నిర్వహించి పేదలకు ఇచ్చే రేషన్ బియ్యాన్ని అక్రమార్కుల పరం కాకుండ చర్యలు తీసుకోవాలని పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

# పిడుగుపాటుకు యువకుడు మృతి



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పిడుగు పాటుకు గురై ఓయువకుడు మృతి చెందిన సంఘటన నాయుడుపేట మండలంలోని కలిపేడు పంచాయతీ పరిధిలోని గంగమ్మ కట్ట వద్ద చోటుచేసుకుంది. నాయుడుపేట మండలంలోని కలిపేడు పంచాయతీ పరిధిలోని గంగమ్మ కట్ట గ్రామానికి చెందిన మృతుడు గ్రామానికి చెందిన అదురు శివయ్య (22) మృతి చెందారు. గ్రామసమీపంలోని పొలాల వద్ద పనులు సమయంలో పెద్దశబ్దంతో పిడుగు పడడంతో అదురు శివయ్య(22) ఒక్కసారిగా కుప్పకూలాడు. గ్రామస్థులు కొందరు అతడిని పరిశీలించగా అప్పటికే మృతి చెందాడు. స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి వచ్చిన కుటుంబసభ్యులు బోరున విలపించారు. సంఘటన స్థలానికి తాసిల్దార్ రాజేంద్ర చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడికి వివాహమై భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ మృతి

**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తకండ్రిగ గ్రామంలో కొత్త హరిజనవాడకు చెందిన పాచి బత్తయ్య వ్యవసాయ కూలీ (డ్రైవర్) తాళ్లూరి మురళి యాదవ్ అనే రైతు దగ్గర గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం స్వర్ణముఖి నది సమీపాపం తాళ్లూరు మురళి పంట పొలాల్లో ట్రాక్టర్ దున్నుతుండగా ట్రాక్టర్ అడుసులో దిగబడిపోయింది. ట్రాక్టర్ ని బయటికి తీసే క్రమంలో ట్రాక్టర్ హఠాత్తుగా వెనుకకు తిరగబడి పోయింది. డ్రైవర్ అక్కడికక్కడే బురదలో కూరుకుపోయి మృతి చెందడం జరిగింది.





## కోగిలి వడ్డికండ్రిగలో పౌష్టికాహార మాసోత్సవాలు

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** మండలంలోని మల్లాం సెక్టార్ కోగిలి వడ్డి కండ్రిగ అంగన్ వాడీ కేంద్రంలో శుక్రవారం పౌష్టికాహార మాసోత్సవాలను నిర్వహించారు. ఐసిడిఎస్ కోట సిడిపిఓ మునికుమారి పాల్గొని మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పౌష్టికాహార ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ కవిత, స్థానిక ఉపాధ్యాయురాలు సరళ, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, తల్లిదండ్రులు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.



## ఏబీవీపీ సైద్ధాంతిక శిక్షణా తరగతులు

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఏబీవీపీ సైదాంతిక శిక్షణా తరగతులు గూడూరులో ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఉదయం పట్టణంలోని వనజకృష్ణ కళ్యాణ మండలపంలో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాంత సంఘటన కార్యదర్శి సుమన్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచం లోనే అతిపెద్ద విద్యార్థిసంఘం ఏబీవీపీ అని, విద్యార్థుల సమస్యలు మాత్రమే కాకుండా విద్యార్థులలో దేశభక్తిని పెంపొందిస్తూ వ్యక్తి నిర్మాణం ద్వారా జాతీయ పునర్ నిర్మాణం సాధ్యమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు. తిరుపతి జిల్లాల నుండి ముఖ్యమైన విద్యార్థి పరిషత్ నాయకులు పాల్గొన్నారు. రెండు రోజులు జరిగే సతస్సులో విద్యార్థి ఉద్యమాలపై, కళాశాలల్లో ఏబీవీపీ పనిపెంచడం ఎలా, విద్యార్థుల ను దేశభక్తులుగా తీర్చిదిద్దడం ఎలా ఇలా పలు రకాల అంశాలపైన చర్చ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమశేఖర్, విభాగ్ సంఘటన కార్యదర్శి సత్యనారాయణ, రెండుజిల్లాల విద్యార్థిపరిషత్ నాయకులు పాల్గొన్నారు.




## క్రీడలో రాణిస్తే బహుళ ప్రయోజనాలు

**వాకాడు, మేజర్ న్యూస్:** విద్యార్థిని, విద్యార్థులు క్రీడల ద్వారా రాణిస్తే బహుళ ప్రయోజనాలు ఉన్నాయని వాకాడు మండల విద్యా శాఖాధికారి ఆనందమన్నారు. శుక్రవారం మండల కేంద్రం లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకులపాఠశాలలో గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా ఎంపికలు క్రీడలు పోటీలు జరిగాయి. ఎంఈఓ మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరిక ఉల్లాసంగా ఉంటే క్రీడల్లో రాణిస్తారన్నారు. ప్రతినిత్యం క్రీడల ద్వారా ఆరోగ్యవంతు లుగా ఉంటారన్నారు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నసీం అలి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, పిడి రాజ్ కుమార్, పిఈటి శ్రీనివాసులు, సిఆర్‌పి బాబు పాల్గొన్నారు.



## ఆహార భద్రత అధికారుల ఆకస్మిక తనిఖీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రానున్న శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుపతి, తిరుమలకు వచ్చు ప్రజలకు భక్తులకు సరైన ఆహారంఅందించాల్సిందిగా సుచీసుబ్రత కచ్చితంగా పాటించాలని తెలుపుతూ ఎటువంటి కల్తి ఆహారము ప్రజలకు అందకుండా జాగ్రత్తలు పాటించాలని ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం తిరుపతి పట్టణంలో ఆహార భద్రత విభాగ అధికారులు జగదీష్, మద్దిలేటి తిరుపతి రైల్వే స్టేషన్ నందు ఆర్టీసీ బస్టాండ్ నందు కొన్ని హెూటళ్లు నుఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. భక్తులు ,ప్రజల యొక్క ఆరోగ్యం పట్ల వ్యాపారస్తులు జాగ్రత్త వహించవలసినదిగా నియమ నిబంధనలు పాటిస్తూ వ్యాపారము నిర్వహించుకోవాలని తెలపడం అయినది, నిభందనలు అతిక్రమించినచో కఠిన చర్యలు చేపట్టబడతాయని హెచ్చరించడమైనది.



## నీవా నది పరివాహక ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండండి

**చిత్తూరు కార్పొరేషన్ మేజర్‌న్యూస్:** నగర పరిధిలో నీవా నది పరివాహక ప్రాంతాల్లో ప్రజల అప్రమత్తంగా ఉండాలని నగర కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ చెప్పారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో నీవా నదిలో నీటి ప్రవాహం పెరగడంతో కల్వర్టరు పైన నీరు ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో కమిషనర్ శుక్రవారం తేనెబండ, వీరభద్ర కాలనీ, ధర్మరాజుల గుడి ప్రాంతాల్లో నీటి ప్రవాహ పరిస్థితులను పర్యవేక్షించారు. నీటి ప్రవాహ పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ స్థానిక ప్రజలను అప్రమత్తం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నదిలో నీటి మట్టం పెరిగే అవకాశం ఉందని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చారు. నీవా నది వంతెనలు, కల్వర్టర్ల వద్ద నీటిప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా.లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



## తల్లీ బిడ్డల సంరక్షణలో తండ్రులు బాధ్యత తీసుకోవాలి



**గూడూరు మేజర్‌న్యూస్:** తల్లీబిడ్డల సంరక్షనలో తండ్రులు బాధ్యతగా ఉండాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుజన పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని సమాజ్‌కట్ట, పిఎస్ఆర్ పార్క్ అంగన్వాడి కేంద్రాల్లో పౌషణ్ మాసోత్సవాలలో భాగంగా తల్లీబిడ్డల పోషణ సంరక్షణపై తండ్రుల భాగస్వామ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పురుషులు ఈ బాధ్యతలపై చురకుగా వ్యవహరించడం వలన తల్లులపై ఒత్తిడి తగ్గి ఆరోగ్యం మెరుగు పగడుతుందన్నారు. శిశుపై శ్రద్ధ చూపేందుకు అవాకాశం ఉంటుదని దీంతో బిడ్డ ఆరోగ్యంగా పెరుగుతుందన్నారు. ఒకరికొకరు సన్వయంతో చూసుకోవడం వలన కుటుంబబంధ బలపడుతుందన్నారు. సమాజంలో లింగ సమానత్వం పెరుగుతుందన్నారు. కుటుంబంలో పోషకాహారం అందించేందుకు సహకారంవైద్య పరీక్షల సమయంలో వైద్యుల వద్దకు వెళ్లడం చేయాలన్నారు. కిశోరి బాలికల్లో పౌష్టికాహార లోపంతో సంబంవించే ఇబ్బందులు ఆరోగ్య సమస్యలపై ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండక మునుపు వివాహం చేయరాదని దీని కారణంగా రక్త హీనత, తల్లి బిడ్డ ఆరోగ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉందని తెలిపారు. అదే విధంగా ఉన్నత పాఠశాలలో మిషన్ శక్తి సంకల్ప్ కార్యక్రమాల్లో భాగంగా పిల్లలకు హక్కులు, మంచి స్పర్శ, చెడు స్పర్శ, స్వీయ సంరక్షణ, మొదలగు అంశాలపై అవగామన కల్పించారు. చిన్నారులు ఒక లక్ష్యంతో చదువు కొనసాగించాలని సంకల్పం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు జయశ్రీ, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి: సీఐ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం జిల్లాలో జరిగే సైబర్ క్రైం గురించి ప్రజలకు ముఖ్యమైన సూచనలు సలహాలు తెలిపారు. ప్రస్తుత కాలంలో పెరిగిన సైబర్ నేరాల సైబర్ నేరగాళ్లు విద్యార్థుల తల్లి దండ్రులకు ఫోన్ చేసి,మీకు స్కాలర్షిప్ వచ్చింది. మీరు రూ.10.వేలు పంపకపోతే స్కాలర్షిప్ రాదని భయపెడుతూ డబ్బులు స్వాధీనం చేస్తున్నారు. పోలీస్ డ్రెస్‌లో వీడియో కాల్ చేసి, డ్రగ్స్ కేసులు లేదా మహిళల ట్రాఫికింగ్ కేసులు మీపై నమోదయ్యాయని చెప్పి డబ్బులు లెక్కించి తీసుకుంటున్నారు.( డిజిటల్ అరెస్ట్)వాట్సాప్ అకౌంట్ హ్యాక్ చేసి, మీ కాంటాక్ట్స్‌కు ఏపీకే (ఏపీకే) లింక్స్ పంపి, డబ్బులు తీసుకుంటున్నారు. ఏ.టీ.ఎం ఎస్ వద్ద కొందరు నేరస్తులు మిమ్మల్ని టార్గెట్ చేసి, ఒరిజినల్ కార్డు మారుస్తూ డూప్లికేట్ కార్డు ఇచ్చి, మీ బ్యాంక్ అకౌంట్ నుండి డబ్బులు తీసుకుపోతున్నారు. కొందరు నేరగాళ్లు ఇన్‌స్టాగ్రామ్‌లో ఫేక్ అకౌంట్లు క్రియేట్ చేసి, ఫ్రెండ్ రిక్వెస్ట్ ద్వారా స్టూడెంట్స్‌ను టార్గెట్ చేస్తూ న్యూడ్ ఫొటోలు పంపించి బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. ఈ చలాన్ పెండింగ్ అని ఆర్టీవో పేరు మీద లింక్స్ పంపించి వాటిని ఓపెన్ చేయమని చెబుతూ డబ్బులు వసూలు చేస్తున్నారు. తెలియని నెంబర్ నుండి వచ్చిన కాల్స్ ఎప్పుడూ లిఫ్ట్ చేయవద్దు? ఏపీకే లింక్స్ ఓపెన్ చేయవద్దు? పోలీస్ డ్రెస్ లో ఎవరు కాల్ చేసినా భయపడకూడదు. ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్స్‌పై ఎలాంటి ఫ్రెండ్ రిక్వెస్ట్‌ని అంగీకరించ వద్దన్నారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి, అవగాహన పెంచుకొని సైబర్ నేరాలపైన సరైన సమాచారం పొందాలి. భద్రత మన బాధ్యత.ఎటువంటి సందేహాలైనా ఉన్న దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లేదా డయల్ 112 నెంబర్ కు ఫోన్ చేయండి.ఎవరైనా సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 కి సమాచారం అందించిన ఎడల వెంటనే సహాయ సహకారాలను అందిస్తారని సీఐ మురళీమోహన్ తెలిపారు.



## బాలుర సీనియర్ వాలీబాల్ విజేత ముత్తుకూరు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి అండర్ 14, అండర్ 17 బాలుర, బాలికల వాలీబాల్ పోటీలు పెద్దపంజాణి మండలం కరసనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా జరిగాయి. ఈ పోటీలలో ముత్తుకూరు బాలుర సీనియర్ జట్టు వాలీబాల్ విజేతగా నిలిచింది. మండలంలో వివిధ పాఠశాలల నుండి మొత్తం 33 జట్లు అన్ని విభాగాల్లో పాల్గొన్నాయి. సీనియర్ బాలుర వాలీబాల్ విజేత ముత్తుకూరు జట్టు, రన్నర్‌గా అమ్మరాజు పల్లి జట్టు, సీనియర్ బాలికల వాలీబాల్ విన్నర్‌గా ఎం జె పి ఏ పి జట్టు,రన్నర్‌గా ఉన్నత పాఠశాల కరసనపల్లి జట్టు, జూనియర్ బాలుర వాలీబాల్ విన్నర్‌గా నేలపల్లి ఉన్నత పాఠశాల జట్టు, రన్నర్‌గా అమ్మరాజు పల్లి ఉన్నత పాఠశాల జట్టు, జూనియర్ బాలికల వాలీబాల్ విన్నర్‌గా నేలపల్లి జట్టు, రన్నర్‌గా శంకర్రాయలపేట జట్టు నిలిచాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్నాథ్ మాట్లాడుతూ విద్యార్థులు ఆటల్లో రాణించి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పీడీలు చంద్రశేఖర్, అమర్, రెడ్డమ్మ, ప్రసూన, సోము, అన్నాదురై, షఫీ, రమణ, దుర్గ, శ్రీధర్, నాని, శేష మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సింగిల్ విండో చైర్మన్ ప్రకాష్ నాయుడుకి అభినందనల వెల్లువ

**కేవీబీపురం మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ఆరే పంచాయతీకి సంబంధించినటువంటి గార్లపాటి ప్రకాష్ నాయుడు సింగిల్ విండో చైర్మన్ గా నియమితులవటం జరిగింది. మండలానికి సంబంధించిన వంటి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హృదయ పూర్వకంగా కలిసి అభినందనలు తెలపడం జరిగింది. ప్రకాష్ నాయుడుకు ముఖ్యంగా రాష్ట్ర యాదవ సంఘ అధ్యక్షులు నరసింహ యాదవ్ మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున అభినందనలు తెలుపుతూ పూల గుచ్చాలు ఇవ్వడం జరిగింది. అనంతరం గార్లపాటి ప్రకాష్ నాయుడు మాట్లాడుతూ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తనను గుర్తించి ఈ పదవిని ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ అలాగే తన కర్తవ్యాలను విధిగా నిర్వర్తిస్తూ పార్టీకి మరియు ప్రభుత్వానికి మంచి పేరు తెస్తానని తెలపడం జరిగింది. కార్యక్రమం అనంతరం కేవీబి పురం మండలానికి సంబంధించి వంటి తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు జేజేలు పలుకుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత రామాంజుల నాయుడు, తిరుపతి పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షులు కె గోపీనాథ్ రెడ్డి, తిరుపతి పార్లమెంటరీ యూత్ అధ్యక్షులు మరియు ఆదర్శ పాఠశాల చైర్మన్ అవసరం సురేష్ రెడ్డి, లోకి నాయుడు, వాసు, ఓబ్లూరు సర్పంచ్ సురేష్ చౌదరి, వెంకట కృష్ణయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.



# ఖతర్నాక్ కిలాడి శ్యామ్..!

## లోకేష్ శాఖకే పంగనామాలా...?

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమా..?

శ్యామ్.. స్కామ్.. బయటపడినా కాపాడుతున్నదెవ్వరు

సమాచార గోప్యంలో అధికారుల మర్మమేమిటి..?





**నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతూ.. కోట్లకు పడగలెత్తడం మోసం కాదా శ్యామ్. చెప్పిన అబద్ధం చెప్పకుండా.. చెయ్యని తప్పిదమంటూ లేకుండా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్వయంగా చూస్తున్న శాఖకే పంగనామాలు పెట్టాలని చూశావంటే నీవు ఖతర్నాక్ కిలాడి శ్యామ్.**

**శ్యామ్.. స్కామ్.. బయటపడిన కాపాడుతున్నదెవ్వరు..**

**సమాచార గోప్యంలో అధికారుల మర్మమేమిటి..?**

శ్యామ్ స్కామ్.. బయటపడిన కాపాడుతున్నదెవ్వరు.. సమాచార గోప్యంలో అధికారుల మర్మమేమిటి..? ఆ ఆధారాలు.. వారి వివరాలు కూడా నేటి దినపత్రిక సూర్య పాఠకుల ముందుకు తీసుకు రాబోతుంది.

ఏపీ క్రైమ్, మేజర్ న్యూస్

**యూట్యూబ్ ప్రమోషన్స్‌లో మొదటి ప్రయత్నంలోనే అంటూ దొరికిన శ్యామ్.**

సెప్టెంబర్ 15వ తేదీ యూట్యూబ్ చానెల్ ప్రమోషన్స్ లైవ్ లో శ్యామ్, వారి గుమస్తాలు తన యూట్యూబ్ ఛానల్‌లో దాదాపు 25 సార్లు మేము మొదటి ప్రయత్నంలో/ మొదటి సారి డీఎస్సీ కోచింగ్ ఇవ్వడం ద్వారా ఫలితాలు సాధించామని చెప్పారు. అంటే వీరు గతంలో డియస్సికు ఎలాంటి కోచింగ్ ఇవ్వలేదనే కదా అర్థం. అంటే ప్రభుత్వ అధికారులతో కుమ్మక్కు అయ్యి మోసము చేసి దొంగ బిల్లులు పెట్టి ప్రజాధనం కాజేశారు

**మోసపూరిత డబ్బుతో దొంగ ర్యాంకులు వేసుకుంటూ..**

మోసపూరిత డబ్బుతో పాటు దొంగ ర్యాంకులు వేసుకోవడం శ్యామ్ స్పెషాలిటీ. ఎలాగా అంటే అభ్యర్థులు ఏడు సంవత్సరాల నుండి డిఎస్సీ కోసం చదువుతున్నారు. రివిజన్ చేసుకునే టైమ్ లో శ్యామ్ ముందుగానే బీసీ, కాపు, మైనారిటీ, ఈ డబ్ల్యూ ఎస్ అధికారులతో కుమ్మక్కు అయ్యి పరీక్ష తేదీలు ప్రకటించి 30 రోజులు సమయం ఉన్నపుడు రూ.600 కోచింగ్ రూ.200కే ఇస్తా అని ఆన్లైన్ కోచింగ్ కు విద్యార్థులను ఎంపిక చేయించుకొని వారికి చెత్త సర్వీసు కొంతమందికి ఇచ్చి కొంతమందికి అసలు కోచింగ్ ఇవ్వకుండానే మమ అనిపించి డబ్బు కాజేసిన ఘనాపాటి. యాప్ లో కాండిడేట్ హిస్టరీ చూస్తే తెలుస్తుంది. ఈ చెత్త క్లాసులు నచ్చక గంట కూడా క్లాసులు చూడని అభ్యర్థులు వేలమంది ఉన్నారంటే అర్థం చేసుకోవచ్చు శ్యామ్ కోచింగ్ లో ఉన్న నాణ్యత ఏమిటో.. ఇక్కడ అభ్యర్థులు స్వతహాగా జాబ్ సాధించినా కూడా వీరికి బలవంతంగా కాల్ చేసి స్కోర్ కార్డ్స్ తీసుకుని ఆహా ఓహో అని ప్రచారాలు చేసుకుంటూ ఇపుడు వీరుడు శూరుడు అని చెప్పుకుంటూ తప్పుడు ప్రచారం చేసుకుంటున్నాడు.



## సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం ముందు దస్తావేజు లేఖర్లు పెన్ డౌన్

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** రిజిస్ట్రేషన్ శాఖలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొన్ని విధానాల వలన ఓవైపు ప్రజలు మరో వైపు దస్తావేజు లేఖర్లు స్టాంప్ వెండర్సు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం విధానంలో మార్పులు తీసుకురావాలని రాష్ట్రవ్యాప్తంగా దస్తావేజు లేఖరులు రెండు రోజులపాటు పెన్ డౌన్ చేస్తున్నారు. అందులో భాగంగా శనివారం చంద్రగిరి సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు దస్తావేజు లేఖరులు శాంతి యుతంగా పెన్ను డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శాంతియుతంగా ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా దస్తావేజు లేఖర్ల సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు శిరీస్ రెడ్డి మాట్లాడుతూ , రిజిస్ట్రేషన్ సిస్టంలో ఆధార్ ఓటిపి పెట్టడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. ఓటిపి అడిగితే కొనుగోలుదారులు గాని విక్రయించేవారు గాని, బ్యాంకు అధికారులు కానీ సక్రంగా చెప్పడం లేదని చెప్పారు. దీంతో ముఖ్యంగా చెల్లు రసీదులు కావడంలేదని పేర్కొన్నారు. ఎన్నో సమస్యలతో ప్రజలు డాక్యుమెంట్ రైటర్లు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం స్పందించి రిజిస్ట్రేషన్ విధానంలో మార్పులు తీసుకురావాలని డాక్యుమెంట్ రైటర్స్ అభ్యర్థిస్తూ పెన్డౌన్స్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ నాయకులు, గోపి, శ్రీనివాసులు, చంగల్ రాయలు, శ్రీకాంత్, భాస్కర్, మల్లి, శేఖర్, కర్ణం శ్రీనివాసులు, డాక్యుమెంట్ వేండర్స్ సిద్దయ్య నాయుడు, ఉష, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న బల్లి కళ్యాణ్



**గూడూరు, మేజర్‌న్యూస్:** శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. శుక్రవారం పార్టీలో చేరిన అనంతరం కళ్యాణ్ మాట్లాడుతూ సొంత పార్టీలోకి రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లాకి సంబంధించి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, గూడూరు ఎమ్మెల్యే డా.పాశం సునీల్ కుమార్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ, తిరుపతి జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహయాదవ్ పాల్గొన్నారు.

## పాము కాటుకు గురైన వెంకటేష్, పరిస్థితి విషమం





**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని చియ్యవరం గ్రామంలో వెంకటేష్ అనే వ్యక్తిని పాము కాటు వేయడం జరిగింది. వెంకటేష్ పామును పట్టుకొని తలను కొరికి వేసి పక్కనే పెట్టుకుని నిద్రపోవడం జరిగింది. వెంకటేష్ బంధువులు ఉదయం వెంకటేష్‌ను ఆస్పత్రికి తరలించడం జరిగింది. వెంకటేష్ పరిస్థితి విషమంగా ఉందని శ్రీకాళహస్తి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి నుండి తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. వెంకటేష్ 48 సంవత్సరాలు. భార్య వేమాలమ్మ, కూతురు ఉంది, వెంకటేష్ తాపీ మేస్త్రిగా పనిచేస్తూ ఉంటాడు. ప్రతి రోజూ కాళహస్తికి వచ్చి అతను బతుకు జీవనం సాధించేవాడు రాత్రి చియ్యవరం గ్రామంలో తాగిన మైకంలో సిమెంట్ రోడ్డు మీద నిద్రిస్తున్న సమయంలో పాము అతనిని కాటేసింది, వెంకటేష్ పామును చూసి పట్టుకొని పాము తలను కొరికి వేశాడు, రెండు తునకలుగా పడేసి అక్కడే పడుకున్నాడు. ప్రస్తుతం వెంకటేష్ తిరుపతి రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## దస్తావేజులు తయారీలో ఓటిపి విధానం రద్దు చేయాలి - రైటర్లు నిరసన

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో దస్తావేజులు తయారీలో ఓటిపి విధానాన్ని రద్దు చేయాలని, చెక్ స్లిప్ ఎడిట్ ఆప్షన్ పునరుద్ధరించి ప్రజలు సమస్యలు తొలగించాలని కోరుతూ శుక్రవారం శ్రీకాళహస్తి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట డాక్యుమెంటు రైటర్లు ,స్టాంపు వెండర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, సహాయకులు నిరసన కార్యక్రమం చేప ట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా 19,20 తేదీలలో రెండు రోజులు పాటు చేపట్టనున్న పెన్‌డౌన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీకాళ హస్తిలో పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రైటర్లు మాట్లాడుతూ ఓటిపిలు ద్వారా ఎన్నో ఆర్థిక లావాదేవీలు పక్క దారి పడుతున్న నేటి పరిస్థితులలో దస్తా వేజులు తయారీలో ఓటిపిల వలన రైటర్లును అనుమానంతో చూస్తున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి ఓటిపి విధానాన్ని రద్దు చేయాలని, కార్డు ప్రైమ్ 2,0 విధానంలో ఎడిట్ ఆప్షన్ పునరుద్ధరించాలని, ప్రైవేట్ అటెండెన్స్ ఆఫ్‌లైన్ విధానం కాకుండా ఇది వరలో గల పాత విధానాన్ని కొనసాగించాలని, ఎన్ఆర్ఐల ఆస్తుల విక్రయ రిజిస్ట్రేషన్ కొరకు ఆధార్ మాత్రమే కాకుండా, పాస్ పోర్టుతో కూడా రిజిస్ట్రేషన్ జరిగేటట్లు 2,0లో అప్ డేట్ చేయాలని కోరారు. అనంతరం శ్రీకాళహస్తి సబ్ రిజిస్ట్రార్ కుమ్మర బాలాజీకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దస్తావేజులు రైటర్లు ఉమా మహేశ్వర రావు, చంద్ర, సూర్యప్రకాష్, శ్యామరాజ్, హేమకుమార్, గురు ప్రసాద్, రూపేష్ వేణు, స్టాంపు వెండర్లు, చెంచు క్రాంతికుమార్, మణి, కిరణ్, శివయ్య, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.



## కృష్ణాపురం జలాశయాన్ని పరిశీలించిన ఈఈ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని అమ్మపల్లి పంచాయతీలో ఉన్న కృష్ణాపురం జలాశయాన్ని జిల్లా ఈఈ మురళి కుమార్ శుక్రవారం పరిశీలించారు. జలాశయంలో నీటి మట్టం తీవ్రంగా పెరగడంతో లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. జలాశయ గేట్లను, సైరన్ పనితీరును పరిశీలించారు. మంజూరైన నిధులతో యంత్ర భవనాల పునర్నిర్మాణ పనులకు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. డీఈఈ వరప్రసాద్ రెడ్డి, ఏఈఈ భాస్కర్, జలాశయ చైర్మన్ అన్నా మల్లి పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ యాదవ్, టీడీపీ నాయకు రాజా, మాజీ సర్పంచ్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# తిరుమల బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు దాదాపు పూర్తి

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమలలో జరిగే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు తుదిదశకు చేరుకున్నాయని టీటీడీ ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులతో టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జూలై నెల నుంచి అదనపు ఈవో సమీక్షలు నిర్వహించారని, పాలకమండలి నిర్ణయాల ప్రకారం భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టామని ఈవో సింఘాల్ వివరించారు. స్వామివారికి అలంకరించే ఆభరణాలను శుభ్రపరచి సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ నెల 24న ముఖ్యమంత్రి చంద్రబాబు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. తొమ్మిది రోజుల పాటు 60 టన్నుల పుష్పాలతో శ్రీవారిని అలంకరించనున్నట్టు వెల్లడించారు. బ్రహ్మోత్స వాల సందర్భంగా 960మంది అదనపు శానిటరీ సిబ్బందిని నియమిం చగా, భక్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గత సంవత్సరం ఒక లక్ష యస్ఎస్‌డీ టోకెన్లు జారీ చేయగా, ఈసారి ఒక లక్ష పదహారు వేల టోకెన్లు జారీ చేసినట్లు వెల్లడించారు. తిరుమలలో 7,500 గదులు, అదనంగా 1,700 విఐపీ గదులు భక్తుల వసతికి సిద్ధం చేశామని తెలిపారు. గరుడసేవ రోజున రెండు లక్షల అన్నప్రసాదాలు, నాలుగు లక్షల బిస్కెట్లు పంపిణీ చేయనున్నట్టు ఈఓ వివరించారు. అత్యవసర వైద్య సేవల కోసం 50మంది అదనపు వైద్యులు, 60మంది సేవకుల సిబ్బందిని నియమించగా, 3,500 మంది శ్రీవారి సేవకులు భక్తులకు సేవలు అందిస్తారని తెలిపారు. వాహనాల రద్దీకి 4,000 వాహనాలకు తిరుమలలో, అదనంగా వచ్చే వాహనాలకు తిరుపతిలో పార్కింగ్ ఏర్పాట్లు చేశామని వివరించారు. బ్రహ్మోత్సవాల తొమ్మిది రోజుల పాటు ఆర్జిత సేవలు రద్దు చేయబడగా, సిఫార్సు లేఖలు స్వీకరించబడవని, స్వయంగా వచ్చే విఐపీలకు మాత్రమే అవకాశం కల్పించనున్నట్టు చెప్పారు. భద్రతా చర్యలలో భాగంగా 3,000 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, అదనపు సిబ్బంది పర్యవేక్షణలో ఉంటారని తెలిపారు. మొత్తం 3,800మంది పోలీసుల ను నియమించగా, గరుడసేవ రోజున అదనంగా 1,300మంది పోలీసులను, 450మంది టీటీడీ సిబ్బందిని మోహరించనున్నారని వివరించారు. బ్రహ్మోత్స వాల్లో సాంస్కృతిక కార్యక్రమాల కోసం దేశంలోని 28 రాష్ట్రాల నుంచి 298 కళాబృందాలను ఆహ్వానించగా, గరుడసేవ రోజున ప్రత్యేకంగా 37 కళాబృందాలు ప్రదర్శనలు ఇవ్వనున్నాయని ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ,టీటీడీ తిరుపతి జెఈఓ వీరబ్రహ్మం, టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణ, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్య రెడ్డి పాల్గొన్నారు.





## టీటీడీకి మొబైల్ ఫాస్ట్ ఫుడ్ వాహనం విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారికి శుక్రవారం బెంగళూరులోని ఎం.ఎస్. రామయ్య విద్యా సంస్థలకు చెందిన ఎం.ఎస్. సుందర్ రామ్ అనే భక్తుడు అన్న ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేసేందుకు రూ.14 లక్షల విలువైన అశోక్ లేల్యాండ్ కంపెనీకి చెందిన బడా దోస్త్ మొబైల్ ఫాస్ట్ ఫుడ్ వాహనాన్ని విరాళంగా అందించారు.దీంతో పాటు టీటీడీ శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు రూ.10లక్షలు విరాళం అందించారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయం ముందు టీటీడీ అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరికి వాహనం తాళాలు, డీడీని అందజేశారు.

## గుడిమల్లం శ్రీ పరశురామేశ్వర స్వామికి వెండి విరాళం

**ఏర్పేడు, మేజర్ న్యూస్ :** ఏర్పేడు మండలం గుడిమల్లం శ్రీ ఆనందవల్లి సమేత శ్రీ పరశు



రామేశ్వర స్వామి దేవస్థానానికి శుక్రవారం నాగరాజు కుటుంబసభ్యులు శ్రీఆనందవల్లి అమ్మవారికి 318 గ్రాములు వెండి పాదాలు విరాళంగా అందజేశారు. వారికి ఆలయ మర్యాదలతో ఆలయ చైర్మన్ బత్తలగిరి నాయుడు, కార్యనిర్వాహణాధికారి రామచంద్ర రెడ్డి, ఆలయ అర్చకులతో ఆశీర్వచనం చేయించి, స్వామి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మహిళా బలోపేతంతోనే దేశం శక్తివంతం : పులివర్తి సుధారెడ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మహిళా బలోపేతంతోనే దేశం శక్తివంతంగా మారుతుందని, మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం పొందేందుకు నైపుణ్యాలను అందిపుచ్చుకుని దేశ 2047 అభివృద్ధి లక్ష్యాన్ని జాతి మత రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేయాలని ప్రముఖ పారిశ్రామికవేత, టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి పిలుపునిచ్చారు. పద్మావతి మహిళా వర్సిటీలో బ్రిడ్జింగ్ ది ఫండింగ్ గ్యాప్" అనే ఇంటరాక్టివ్ వర్క్‌షాప్‌ను సెనేట్ హాల్ నిర్వహించారు. మహిళా పారిశ్రామికదారులకు నిధులు పొందడం వినియోగించడంపై అవగాహన కల్పించేందుకు వర్క్ షాపు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై వెబ్ ఆధారిత ప్రోటోటైప్‌ను ఆవిష్కరించారు. మన సంతతి మేధస్సు దేశానికి మద్దతుగా ఉపయోగపడాలని, ఉన్నత విద్యావంతులు, నైపుణ్యం కలిగిన వ్యక్తుల వలసపోరాదని ఆమె సూచించారు. ఎస్ఐడిబిఐ ద్వారా లభించే వివిధ పథకాలు వ్యాపార ప్రతిపాదనలు సమర్పణ నుంచి రుణాల మంజూరు చేసే ప్రక్రియలను ఎజీఎం, సీడీబీ ఎన్.కామేశ్వరరావు వివరించారు. అనంతరం వర్సిటీ విసి ప్రొ వి.ఉమ, రిజిస్టర్ ప్రొ ఎన్.రజని పులివర్తి సుధా రెడ్డిని సత్కరించి, మహిళలు నిధుల అవకాశాలను అందుకోవడంలో ఈ బృందం చేసిన కృషికి అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌతమ్, ప్రొ పి.సుజాతమ్మ, డా.పి మాధవి, డా.పి రూప, డా.ఎన్.శ్రీరజని పాల్గొన్నారు.




## దస్తావేజు లేఖరుల పెన్ డౌన్

**పలమనేరు, మేజర్‌న్యూస్: రిజిస్ట్రేషన్** నూతనంగా ప్రవేశపెట్టిన కొన్ని విధానాల వలన ఆధార్ ఓ.టి.పి, స్థానిక సంస్థల డేటా బేస్ ఆధారంగా ఆస్తుల రిజిస్ట్రేషన్లు మరియు రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన కార్డ్ ప్రైమ్ 2.0 సాఫ్ట్వేర్లోని సాంకేతిక లోపాల వలన దస్తావేజు తయారీ అనేది జటిలమవుతూ తీవ్ర జాప్యానికి గురవుతున్న కారణంగా పలమనేరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలోని దస్తావేజులేఖరులు శుక్రవారం పెన్డౌన్ చేశారు. రిజిస్ట్రేషన్ విధానాలలో మార్పు అవసరమని ప్రభుత్వానికి నివేదిస్తూ రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంఘం పిలుపు మేరకు 19 మరియు 20 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా దస్తావేజులు లేఖర్లు పెన్ డౌన్ చేసి నిరసన పలమనేరు దస్తావేజులేఖరులు తెలిపారు.తెలియజేశారు. శనివారం కూడా రిజిస్ట్రేషన్ కు సంబంధించి ఏలాంటి సేవలు అందించబడవు అని దస్తావేజు లేఖలు పేర్కొన్నారు. ఆధార్ లింక్ అయిన సెల్ఫోన్ లకు ఓ.టి.పిలు సరిగా రాకపోవడం, క్రయ,విక్రయదారులు ఓ.టి.పి.లు చెప్పుటకు భయపడుచూ సహకరించడం వంటి సమస్యలతో ప్రస్తావియలేఖరులు సత్తామతమవుతున్నారని కూడా తెలిపారు.లేదు. డాక్యుమెంట్లు తయారుచేసిన తర్వాత ఏదైనా మార్పులు చేయకులు చేయవలసి వస్తే ఎడిట్ ఆప్షన్ కూడా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని లేఖరులు వాపోయారు. పబ్లిక్ డేటా ఎంట్రీ లో చిన్న చిన్న తప్పిదములకు ఎడిట్ ఆప్షన్లు లేకపోవడం, వ్యవసాయ భూమికి సంబంధించి ఒక సర్వే నెంబరులోని విస్తీర్ణమును ఒకేసారి ఒకరికి తప్ప, ఇద్దరికి, ముగ్గురికి రిజిస్ట్రేషన్లు చేయుటకు వీలు లేకుండా ప్రస్తుత సాఫ్ట్వేర్ ఉందని దీనిని మార్పు చేయాలని దస్తావేజు లేఖరులు మూగమ్మడిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు స్థానిక పలమనేరు సబ్ రిజిస్ట్రార్ సుబ్రహ్మణ్యం కు దస్తావేజు లేఖరులు మెమోరాండం సమర్పించారు.



## ఉత్సాహంగా మండల క్రీడా పోటీలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** 69వ మండల స్థాయి పాఠశాల క్రీడా పోటీలలో భాగంగా శుక్రవారం ఎంఆర్ పల్లి జడ్పీ హైస్కూల్లో మండల క్రీడా పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. ఇందులో విద్యార్థులు చురుకైన ప్రతి ప్రదర్శించి పలు విభాగాలలో విజేతలుగా నిలిచారు. అండర్ 17 బాలురు కబడి విభాగంలో ఎస్.ఎన్.పురం పాఠశాల విజేతగా నిలవగా, ఎస్.పీ. జె.ఎన్.ఎం రన్నరుగా నిలిచింది. అండర్-17 బాలుర ఖో-ఖోలో ఎస్. ఎన్.పురం విజేతగా, ఎస్.కె. ఆర్.ఎస్ టిటిడి రన్నరుగా నిలిచింది. అలాగే అండర్-14 బాలుర ఖో-ఖోలో ఎం.ఆర్.పల్లి పాఠశాల విజేతగా, ఎస్.ఎన్.పురం రన్నరుగా నిలిచింది. అండర్-14 బాలికల ఖో-ఖోలో ఎం.ఆర్. పల్లి విజేతగా, ఎస్.ఎన్.పురం రన్నరుగా నిలిచింది. ఈ పోటీలలో ఎంఆర్ పల్లి జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సిబ్బంది సమన్వయతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో పి.డి., పి.ఇ.టి.లు, ఉపాధ్యాయుల పాల్గొన్నారు. ఇందులో విజేతగా నిలిచిన జట్లు త్వరలో నిర్వహించే డివిజనల్ స్థాయి పోటీలలో పాల్గొంటారని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల కోఆర్డినేటర్ విద్యాలత తెలియజేశారు.



## సిజీహెచ్ఎస్ ఏర్పాటు కోసం ఎంపీ గురుమూర్తి కృషి

**- సిబ్బంది నియామకాల కోసం కేంద్రం నోటిఫికేషన్**



**తిరుపతి రెవెన్యూ,మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం సిజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్‌లు ప్రారంభించేందుకు అవసరమైన సిబ్బంది నియామకాలు చేపట్టేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి గత పార్లమెంటు సమావేశాలలో సిజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ అందుబాటులో లేక కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు ఆరోగ్య సేవలు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేంద్రం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. సిజీహెచ్ఎస్ తక్షణమే ప్రారంభించడానికి పూర్తి స్థాయిలో సిబ్బంది అనుమతులపై సమీక్ష పూర్తయ్యే వరకు అందుబాటులో ఉన్న సిబ్బందిని ఉపయోగించుకుని లేదా అవసరమైతే అదనపు కాంట్రాక్టు సిబ్బందిని నియమించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇదిలా ఉండగా నేడు అందుకు అవసరమైన సిబ్బంది నియామకాలు చేపట్టేందుకు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రతి వెల్‌నెస్ సెంటర్‌లో ఒక జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్, ఒక ఫార్మసిస్ట్, ఒక జూనియర్ హెల్త్ అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్, ఒక నర్సింగ్ ఆఫీసర్ నియమించనున్నారని పేర్కొన్నారు. ఈ నియామకాలు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా చేపట్టనున్నారని, భవనాల ఎంపిక పూర్తయిన ప్రదేశాల్లో సెంటర్లను ప్రారంభించడానికి సంబంధిత అదనపు డైరెక్టర్లకు సూచనలు జారీ అయ్యాయని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన నిధుల నుంచే ఈ వ్యయాన్ని భరించనున్నారని ఎంపీ కార్యాలయానికి సమాచారం అందిందని ఎంపీ గురుమూర్తి తెలియజేశారు. ఎప్పుడో మంజూరయినా ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోకపోవడం గురించి ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఒక సమస్య పరిష్కారానికి ప్రభుత్వానికి సంబంధించిన వివిధ శాఖల అనుమతులు అవసరమని, పార్లమెంటు వేదికగా నిరంతరం సమస్యలు వినిపిస్తూ, సంబదిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నట్లు ఎంపీ తెలిపారు.

## టీటీడీకి రూ.10 లక్షల విరాళం

**తిరుమల, మేజర్ న్యూస్:** హైదరాబాద్ కు చెందిన ఆదిత్య పోలెపల్లి అనే భక్తుడు టీటీడీ బాలాజీ ఆరోగ్య వర ప్రసాదిని(స్విమ్స్) పథకానికి రూ.10,11,116 విరాళంగా అందించారు.ఈ మేరకు తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.



## ఆటోనగర్ కోసం ఏపీఐఐసి స్థలాలను పరిశీలన



**కుప్పం, మేజర్‌న్యూస్:** భవిష్యత్తు అవసరాల నిమిత్తం ఆటోనగర్ ను ఏర్పాటు చేయాలని కార్మిక సంఘాల అభ్యర్థన మేరకు అందుబాటులో వున్న ఏపీఐఐసి స్థలాలను ఏపీఐఐసి డైరెక్టర్ మల్లూనూరు ప్రేమ్ కుమార్, కడా మెంబర్ రాజ్‌కుమార్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్ లు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాలతో, భవిష్యత్తు అవసరాల నిమిత్తం, ఆటోనగర్ ను మోడ్రన్ ఆటోనగర్ గా పెద్ద ఎత్తున చేపట్టాల్సిన అవసరం ఉంది అంటూ, వాటి నిర్మాణానికి తగిన స్థలాన్ని పరిశీలిస్తున్నామని, స్థానిక నాయకులు,కడా,ముఖ్య నాయకుల అందరితో చర్చించి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టి కి తీసుకెళ్ళి త్వరలో ఫైనల్ చేసి పనులు ప్రారంభిస్తామని నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కడా మెంబర్ రాజ్ కుమార్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, సర్వేయర్ సాయి వారి బృందం, కార్మిక సంఘాల నేతలు శివకుమార్,రమణ, హరి యాదవ్, ఇస్మాయిల్, అబ్దుల్ మునాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవెలగటూరులో క్యాన్సర్‌పై అవగాహన



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం సందర్భంగా శుక్రవారం పెద్దపంజాణి మండలం పెద్దవెలగటూరు పంచాయతీ లో మండల వైద్యాధికారి డాక్టర్ మురళి క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రక్త పరీక్షలు,షుగర్, బిపి ,డెంగ్యూ, మలేరియా కు సంబంధించిన పరీక్షలు చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం క్యాన్సర్ పై అవగాహన కల్పించి స్క్రీనింగ్ చేసినట్లు పేర్కొన్నారు. మంచిపోషక ఆహారం తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు గ్రామస్తులకు తెలియజేసి,అందరికీ ఆరోగ్య సలహాలు ఇచ్చామన్నారు. సీజనల్ వ్యాధులు ,చర్మ వ్యాధులు గురించి వివరించి మాత్రలు , సిరప్స్ అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపంజాని వైద్య శాఖ సూపర్వైజర్, ఏఎన్ఎం, ఎంఎల్ హెచ్ పీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## యువతను ప్రోత్సహించిన పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు - పులి శ్రీకాంత్

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దేవాలయాలు చైర్మన్ లు నియామకంలో భాగంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా కొట్టే సాయిని నియమించడం మాకు ఎంతో ఆనందాన్ని కలుగజేస్తుంది అని జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. యువతని రాజకీయాల్లోకి పిలవడమే కాకుండా యువతని క్రమశిక్షణలో నడిపించి యువతకి నేను మీ వెంట ఉంటాను అని భరోసా ఇచ్చి రేపటి దేశ భవిష్యత్తు యువతరం మీద ఆధారపడి ఉందని గుర్తు చేస్తూ యువతరాన్ని ముందుకు తీసుకురావాలి ఆలోచనతో నేనున్నానని వెన్ను తట్టి నడిపించిన పవన్ కళ్యాణ్ కి మా శ్రీకాళహస్తి యువతరం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. ఇదే నిబద్ధతతో, క్రమశిక్షణతో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి బలమైన సైనికుడిగా ఎదగాలని కోరుకుంటున్నాను.. ఈ పదవి రావడానికి ముఖ్య కారణం మన సాయి యొక్క క్రమశిక్షణకే ఉదాహరణ అని తెలిపారు. కొట్టే సాయికి ఈ పదవి రావడానికి కృషి చేసిన స్థానిక శాసన సభ్యుల బొజ్జల సుధీర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## బాల్య వివాహాలు నివారణకు పర్యవేక్షణ కమిటీలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** బాల్య వివాహాలు నివారణకు పర్యవేక్షణ కమిటీలును వేస్తున్నట్లు నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్ తెలిపారు. కుప్పం మున్సిపల్ పరిధిలోని 3 వ సచివాలయంలో బేటీ పడావో, బేటీ బచావో కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలు చేసిన వారిపై చర్యలు అధికారులు చర్యలు తీసుకోండునని కుప్పం నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్ పేర్కొన్నారు. ఒకటి, మూడో శుక్రవారాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ కమిటీలు వేసి అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. బాల్య వివాహాలు చేయడం, చేయించడం చట్ట రీత్యా నేరమని ఇందుకు పాల్పడే వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే ప్రభుత్వ యంత్రాంగానికి, చైల్డ్ లైన్ అధికారులకు (1098, 100/112) టోల్ ఫ్రీ నెంబర్లకు తెలియజేయాలని సూచించారు.

## యూరియా అందుబాటులో ఉంది

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం అమ్మపల్లి క్రాస్ నుంచి కొటార్వేడు వెళ్లే మార్గంలో యూరియా రాజేశ్వరి ఎరువుల షాప్ లో అందుబాటులో ఉంది, కావాల్సిన రైతులు తీసుకోవచ్చు, మీ ఆధార్ తీసుకు వెళ్ళాలి, అమ్మపల్లి క్రాస్ నుంచి కొటార్వేడు వెళ్లే దారిలో ఉంది షాపు, అగ్రికల్చర్ ఆఫీసర్, హేమలత తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తిని ఢీకొన్న టెంపో ట్రావెలర్



**గుడిపాల, మేజర్ న్యూస్:** గుర్తు తెలియని వ్యక్తిని టెంపో ట్రావెలర్ ఢీకొన్న సంఘటన గుడిపాల మండల పరిధిలోని పానాటూరు వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. గుడిపాల ఎస్సై రామ్మోహన్ కథనం మేరకు శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో పానాటూరు క్రిష్ణ గ్రానైట్ ఫ్యాక్టరీ వద్ద వెల్లూరు వైపు నుండి చిత్తూరు వైపుగా ఒక వ్యక్తి నడుచుకుంటూ వస్తూ ఉండగా అతని వెనుక వైపు నుంచి ఒక టెంపో ట్రావెలర్ ఢీకొనడంతో అతని తలకు బలమైన గాయం తగిలి స్పృహ తప్పి పడిపోయాడు. వెంటనే అతనిని చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ ద్వారా పంపడమైందన్నారు. ఇతని గురించి ఎవరికైనా వివరాలు తెలిసినట్లయితే గుడిపాల పోలీసు నెంబరు 9440796712 కు తెలియజేయాలన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## 22 నుంచి కళాశాలలను మూసివేస్తాం

**- ప్రభుత్వానికి ప్రైవేటు డిగ్రీ కళాశాల అసోసియేషన్ సమ్మె నోటీసు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లాలో ప్రైవేటు డిగ్రీ కళాశాల పరిస్థితి దయనీయంగా మారిందని, కళాశాలను కొనసాగించే పరిస్థితి లేదని ఏపీ ప్రైవేటు డిగ్రీ కళాశాలల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పట్నం సురేంద్రరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎస్వీయూ వీసీ అప్పారావును కలిసి సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 16నెలలుగా ఫీజు రీయింబర్స్ మెంట్ ప్రభుత్వం చెల్లించలేదని, దీంతో కళాశాలలో పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలు, కళాశాల అద్దె, నిర్వహణ ఖర్చులు భరించలేని స్థితిలో యాజమాన్యాలు కొట్టు మిట్టాడుతున్నాయన్నారు. ఇప్పటికే జిల్లాలో 108 ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు అప్పులు పాలు అయ్యారని, ఇక కళాశాలలను కొనసాగించే పరిస్థితి లేక విధిలేని పరిస్థితిలో సమ్మెకు దిగుతున్నామని చెప్పారు. ఒక్కో కళాశాలకు సుమారు 3.05కోట్లు ప్రభుత్వం 6విడతలుగా బకాయి ఉందన్నారు. ఆదివారం వరకు ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూసి సోమవారం నుంచి పూర్తి స్థాయిలో కళాశాలలను మూసివేసి బంద్ పాటిస్తామని హెచ్చరించారు. ఎంతో మంది విద్యార్థులు ప్రభుత్వ మొండివైఖరికి బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బకాయి ఫీజులు చెల్లించి ఇటు ప్రైవేటు కళాశాలలను, విద్యార్థులను ఆదుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి మహిళ శక్తికి ప్రతిరూపమే



**ఓజిలి, మేజర్‌న్యూస్:** మహిళలు బాగుంటేనే.. కుటుంబం, సమాజం బాగుంటాయని ఆవకాయ పెట్టాలన్నా, అంతరిక్షానికి వెళ్లాలన్నా మహిళలకే సాధ్యమని - స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోవూరు గోపాల్ అన్నారు. శుక్రవారం మండలంలోని వెంకటరెడ్డి పాలెం గ్రామంలో వైద్యులు డేనియల్,ఆయుర్వేదవైద్యులు కలపాటి శేఖర్ ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోవూరు గోపాల్, సర్పంచ్ లలితమ్మ పాల్గొన్నారు. ఆరోగ్యవంతులైన మహిళలతోనే బలమైన కుటుంబం" అనే నినాదంతో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ఈ నెల 17 నుండి అక్టోబర్ 02 పదిహేను రోజుల పాటున నిర్వహిస్తుందని ఈ కార్యక్రమానికి మహిళలు సద్వినియోగం చేసుకోవాలని గోపాల్ సూచించారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## షార్‌లో ఘనంగా గురుపూజోత్సవం



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీహరికోట షార్ రాకెట్ కేంద్రంలో శుక్రవారం గురుపూజోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. షార్‌లోని ఎంఆర్ కురూప్ ఆడిటోరియంలో గురుపూజోత్సవం పై ఉపన్యాసం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎం.జి.ఆర్ విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ సుదాసేషన్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం స్పేస్ సెంటర్ స్కూల్ కేజీ స్కూల్ కు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షార్ డైరెక్టర్ పద్మకుమార్, షార్ కంట్రోలర్ రమేష్ బాబు, అసోషియేట్ డైరెక్టర్లు ముత్తు, చెరి, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమి స్వాధీనం



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడమే కాకుండా ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని మండల తహసీల్దార్ శ్రావణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలోని పంచాయతీ చార్వకని పల్లి పరిధిలో ఉన్న మల్లిరెడ్డి కుంట భూ ఆక్రమణ జరిగిందని తెలిపారు. ఈ మేరకు విలేకరులతో మాట్లాడుతూ పెనుమూరు మండలం చార్వకనిపల్లి సర్వే నం. 4/2 పూర విస్తీర్ణం 5 ఎకరాలు రెవెన్యూ రికా ర్డుల మేరకు "మల్లిరెడ్డి కుంట" గా కలదు. సదరు కుంట నందు కొంతమంది రైతులు ఆక్రమించుకుని ఉన్నారని వాటిపై తగు చర్యలు తీసుకోవాలని 2017 నందు ముఖ్యమంత్రి కార్యాలయం నందు వచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి తహసీల్దార్ నోటీసులు ఇవ్వగా, సదరు నోటీసులపై ఆక్రమందారు ఎస్.ఓ ప్రక్రియ ద్వారా 297/2017 మేరకు చిత్తూరు జిల్లా న్యాయస్థానం నందు వ్యాజ్యం వేయగా సదరు వ్యాజ్యం విచారించిన గౌరవ న్యాయస్థానం 2025 జూలై నందు ఉత్త ర్వులు జారీచేసి ఉన్నారు. ఆ మేరకు ఈ రోజు సదరు 5 ఎకరాల కుంట భూమిని రెవెన్యూ వారు, ఇరిగేషన్ వారు పోలీస్ వారి సహ యంతో స్వాధీన పరచుకున్నట్లు తెలిపారు. భూముల హద్దు దారుల సమక్షంలో సర్వే చేసి ట్రెంచ్ వేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ఆర్ ఐ మనోజ్, వీఆర్వో శ్యామ్, మండల సర్వేయర్ చిరంజీవి, ఇరిగేషన్ ఏ ఈ ఈ భరత్ రెడ్డి , విలేజ్ సర్వేయర్ సింధు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరులో దోపిడీ దొంగ అరెస్టు



**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని జనసంచారం తక్కువగా ఉన్న ప్రదేశాలలో ప్రేమ జంటలను లక్ష్యంగా చేసుకొని వారిని కత్తితో బెదిరించి నగలు, నగదు దోచుకుంటున్న వ్యక్తిని చిత్తూరు వన్ టౌన్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.1,20,000 విలువైన 12 గ్రాముల బంగారు నగలు, రూ.80,000 విలువైన ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆస్తుల మొత్తం విలువ రూ.2 లక్షలు.ఇటీవల చిత్తూరు పట్టణంలో ఇలాంటి ఫిర్యాదులు అందడంతో చిత్తూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేశ్వర కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు, డీఎస్పీ సాయినాథ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పడి నిందితుడి కోసం గాలింపు చేపట్టాయి. శుక్రవారం ఉదయం పివికేఎస్ కాలేజీ వెనుక అటవీ ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితుడు అరెస్టయ్యాడు. అతను చిత్తూరు పట్టణం, కొంగారెడ్డిపల్లికి చెందిన రమేష్ కొడుకు ఆర్. అకీల్‌గా పోలీసులు గుర్తించారు. నిందితుడు వద్ద నుంచి దొంగిలించిన బంగారు నగలు, నేరానికి వినియోగించిన ద్విచక్రవాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రజల భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి స్పష్టం చేశారు. ఈ దర్యాప్తులో పాల్గొన్న వన్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేశ్వరతో పాటు ఐడి పార్టీ సిబ్బందిని ఆయనతో పాటు డీఎస్పీ సాయినాథ్ ప్రత్యేకంగా అభినందించారు.

## అక్రమ కట్టడాలు తొలగింపు



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట పంచాయతీలో అక్రమ కట్టడాలు తొలగిపుకు చర్యలు చేపట్టిన రేణిగుంట పంచాయతీ కార్యదర్శి మాధవి. శుక్రవారం రేణిగుంట పట్టణం పోస్ట్ ఆఫీసు వీధిలో కాలవపై అక్రమ కట్టడాలు చేపట్టిన రేకుల షెడ్ తొలగించారు. వీటితో పాటు భవనానికి అనుకోని ఉన్న లిప్టు కట్టడాలు కూడా రెండు రోజుల్లో తొలగించాలి అని కబ్జాదారులు ఆదేశాలిచ్చారు. ఈటతో పాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్న "గుత్తా కోటేశ్వర నాయుడు"

**- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర మనోహర్**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండల ఇంచార్జ్ పగడాల యువరాజ్ ఆధ్వర్యంలో,వెర్లోపల్లి గ్రామ పంచాయతీకి చెందిన రేషన్ డీలర్లు సంఘం అధ్యక్షులు, 9వ వార్డు మెంబర్ గుత్తా కోటేశ్వర నాయుడు తన అనుచరులతో కలిసి చంద్రగిరి పార్టీ కార్యాలయంలో శుక్రవారం జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర మనోహర్ నూతనంగా పార్టీలోకి చేరిన గుత్తా కోటేశ్వర నాయుడును అతని అనుచరులకు పార్టీ కండువా కప్పి సాధారంగా జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగాదేవర మనోహర్ మాట్లాడుతూ "ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. ఆయన స్ఫూర్తితోనే రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు జనసేన వైపు ఆకర్షితులవుతున్నారు. ఈ క్రమంలో చంద్రగిరి నియోజకవర్గంలో పలువురు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారని చెప్పారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తాను" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ స్థానిక నాయకులు, గ్రామస్థాయి కార్యకర్తలు, గుత్తా కోటేశ్వర నాయుడు అనుచరులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రైనింగ్ ప్రోగ్రాంకు టెండర్ల ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో బీటెక్ చివరి ఏడాది చదువుతున్న విద్యార్థులకు క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాంలు ఇవ్వటానికి ఏపీ ప్రొక్యూర్మెంట్ ద్వారా ప్లేస్మెంట్ ఆఫీసర్ ప్రొఫెసర్.బి.కిషోరి ఆహ్వానించారు. పూర్తి వివరాలకు, యూనివర్సిటీ వెబ్సైట్ సందర్శించాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరం

**తవణంపల్లె, మేజర్న్యూస్:** తవణంపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సరాకల్లు



సచివాలయం పరిధిలోని జి. గొల్లపల్లె గ్రామంలో "స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" ఆరోగ్య శిబిరం శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధుల స్క్రీనింగ్ నిర్వహించగా, తల్లి-బిడ్డ ఆరోగ్య సేవలు, వయోవృద్ధుల ఆరోగ్య పరీక్షలు, కిషోర బాలికల వైద్య పరీక్షలు కూడా నిర్వహించారు. అదేవిధంగా క్షయవ్యాధి స్క్రీనింగ్, సికిల్ సేల్ అనీమియా స్క్రీనింగ్, ఆయుష్ సేవలు, టీకాల కార్యక్రమం  మానసిక వైద్య సేవలపై ప్రత్యేక శ్రద్ధ చూపారు.డాక్టర్ మోహనవేలు, డాక్టర్ ప్రియాంక, కమ్యూనిటీ హెల్త్ అధికారి జ్ఞానశేఖర్, ఆరోగ్య పర్యవేక్షకులు, ఆరోగ్యకార్యకర్తలు, ఎంఎల్హెచ్పిలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు శిబిరంలో సేవలు అందించారు. ఈ సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, మాజీ ప్రెసిడెంట్ గాలి దిలీప్ చౌదరి, గ్రామ పెద్దలు పాల్గొని ప్రజలందరికీ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## స్వామిత్వా సర్వేకు సహకరించండి



**పెద్దపంజాణి, మేజర్న్యూస్:** స్వామిత్వా సర్వేలో భాగంగా గ్రామ కంఠలలో గల కాళీ  స్థలాలు, ఇంటి స్థలాలకు ఆస్తి యాజమాన్యపు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడానికి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించడం జరుగుతున్నదని  ఈ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ కోరారు. శుక్రవారం చలమంగళం గ్రామపంచాయతీ  చిన్నేపల్లి గ్రామంలో జరుగుతున్న స్వామిత్వా సర్వేను  ఎంపీడీవో పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఈవో పీఆర్డి సరదా దేవి మాట్లాడుతూ వారి వారి ఇళ్లను, ఇంటి, ఖాళీ స్థలాలను ప్రజలందరూ  దగ్గరుండి సర్వే చేయించుకోవాల్సిందిగా కోరారు. ఈ సర్వే కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీరామ్, పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ మండల  అధ్యక్షుడుగా ఎన్ వెంకట్రమణ



**శాంతిపురం, మేజర్న్యూస్:** రామకుప్పం  మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా ఎన్ వెంకట్ రమణను పార్టీ అధిష్టానం గురువారం ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఈ అవకాశాన్ని కల్పించిన తెలుగుదేశం పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా తెలుగుదేశం పార్టీ ను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా పనిచేస్తానని, ప్రతి ఒక్కరి కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని,ప్రతి ఒక్క కార్యకర్త కోసం వారి వెంట ఉండి వారి కష్టసుఖాల లో తోడు ఉంటానని అన్నారు. రామకుప్పం  మండల నాయకులు మరియు కార్యకర్తల సహాయంతో పార్టీ పురోగతి కోసం పనిచేస్తానని అన్నారు. ఈ సందర్భంగా నూతన టిడిపి పార్టీ అధ్యక్షుడు ఎన్ వెంకటరమణ  పలువురు నాయకులు రామకుప్పం  కూడలి లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడి నుండి కార్యకర్తలతో కలిసి పార్టీ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ఎన్ వెంకటరమణ  బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండల నాయకులు మాజీ ఎమ్మెల్సీ గౌని వారి  శ్రీనివాసులు వెంకటరమణ నీ  సన్మానించారు కార్యకర్తలు వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## సమతుల ఆహారాన్ని పాటించాలి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ సమతుల ఆహారాన్ని పాటించాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ శకుంతల అన్నారు. శుక్రవారం మండలంలోని పాత గుంట సచివాలయంలో పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో పోషణ మా కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో టీం పురుషుల భాగస్వామ్యంతో తండ్రుల ఆధ్వర్యంలో ఆహారపు వంటల పోటీలు నిర్వహించి పోషణపై అవగాహన కల్పించారు. తండ్రులు, ప్రజల సమక్షంలో పోషణపై కమ్యూనిటీ ప్రతిజ్ఞలు చేయించారు. సమతుల ఆహారంపై అవగాహన కలిగేటట్లు ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సదాశివేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజలు



**కార్వేటి నగరం మేజర్న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ నగరం చెరువు వద్ద వెలసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నందీశ్వరునికి ప్రదోష పూజ వేద పండితులు మంత్రోచ్చా రణ నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు.  ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కోదండపాణి మొదలియార్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, ముఖ్య కార్య నిర్వహణ అధికారి బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు ప్రసాద్ రాజు, ప్రసాద్ యాదవ్, ప్రసాద్ రెడ్డి, సహాయ కార్యదర్శి సుబ్బరాయులు యాదవ్, కృష్ణ స్వామి రాజు, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల నైతిక విలువలు పెంచడమే ఉపాధ్యాయులు బాధ్యత

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** గురువులు తమ నైపుణ్యాలను నైతిక విలువలను విద్యార్థులకు సరిగా అందించడమే సమాజం గురువులకు అప్పగించిన బాధ్యత అని డీన్లు ప్రొ వాణి, ప్రొ.టి సుద అన్నారు. పద్మావతి మహిళా వర్సిటీ సీబీఎస్ఈతో కలిసి సీబీఎస్ఈ పాఠశాలల ప్రిన్సిపల్స్కు 2 రోజుల జాతీయ స్థాయి ఎక్స్ పోజర్ విజిట్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా వచ్చేసి మహిళలను అన్ని రంగాలలో తీర్చిదిద్దేందుకు 42 వేల క్రితం స్థాపించిందని తెలిపారు. ప్రవేశం, సమానత్వం, నాణ్యత, అందుబాటు, బాధ్యత అనే ఐదు ప్రధాన సూత్రాల ఆధారంగా రూపుదిద్దుకున్న జాతీయ విద్యా విధానం 2020 భవిష్యత్తులో జాతీయ ప్రపంచ స్థాయి సవాళ్ళను ఎదుర్కొనే విదంగా యువ మేదావులను సిద్ధం చేసేందుకు తోడ్పడుతుందన్నారు. ఎన్ ఈ పి కోఆర్డినేటర్ప్రొ.టి.జి అముదవల్లి కార్యక్రమ లక్ష్యాలను, పాఠశాల



విద్యలో ఎన్ఈపి 2020 కాగ్నిటివ్ నైపుణ్యాల అభివృద్ధిపై మాత్రమే కాకుండా, సామాజిక, భావోద్వేగ నైపుణ్యాలపై కూడా గట్టి పట్టుదలతో ఉందన్నారు. ఇందులో డీన్లు, వివిధ రాష్ట్రాల నుంచి 43 మంది సి.బి.ఎస్ఈ ప్రిన్సిపల్స్ విద్యా విభాగం అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సంస్కృత వర్సిటీలో ఆయుర్వేదంపై సదస్సు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్న్యూస్ :** ప్రధానమంత్రి మోడీ జన్మదిన సందర్భంగా  సేవాసప్తాహ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జాతీయ సంస్కృతి వర్సిటీలోని కాన్ఫరెన్స్ హాల్లో ఆయుర్వేదంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విసి ప్రొ.జి.యస్.ఆర్ కృష్ణమూర్తి విచ్చేసి సేవనే పరమావధిగా భావిస్తూ ప్రతి విద్యార్థి ముందుకు సాగాలన్నారు. ప్రతి ఒక్కరూ కూడా ఆరోగ్య విషయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకుంటూ, భావి భారతాన్ని నిర్మించేటువంటి గురుతర బాధ్యతను మీరందరు తీసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. అనంతరం ఎస్.వి ఆయుర్వేద కళాశాల రిటైర్డ్ ప్రొఫెసర్ డా.ఎన్ కృష్ణయ్య మాట్లాడుతూ ఆయుర్వేదం అనేది మానవుని  జీవన విధానాన్ని అత్యంత శక్తివంతంగా మార్చేటువంటి ప్రక్రియ అని తెలియజేశారు.  యోగ విభాగంలో రెండు గంటలపాటు క్యాంపుని ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆయుర్వేద ఔషధాలను కూడా ఉచితంగా పంపిణీ చేసి ఆయుర్వేద గొప్పతనాన్ని విద్యార్థులకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో యోగ విభాగం అధ్యక్షులు డా.తపన్ కుమార్ గడై, యోగవిభాగధ్యాపకులు, సాంఖ్య విభాగ అధ్యక్షురాలు డా.డి.జ్యోతి, ఎ.పి.ఆర్.ఓ. డా.కనపాల కుమార్, యోగ విభాగం, సాంఖ్య విభాగం విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన ఎంపీడీఓ



**కార్వేటి నగరం మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీలో ఉన్న మూడు సచివాలయాలను ఎంపీడీవో చంద్రమౌళి శుక్రవారం తనిఖీ నిర్వహించారు. సచివాలయ సిబ్బంది హాజరు మరియు ప్రభుత్వం సర్వేలు పై ఎప్పటికపుడు అప్డేట్ లో ఉండాలని పంచాయతీ కార్యదర్శి నాగరత్నమ్మ సూచనలను జారి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మకు రాహుకాల అభిషేకం

**చౌడపల్లి రూరల్, మేజర్ న్యూస్ :**



శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు శుక్రవారం రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి ఆలయ అర్చకులు వేద పండితులు ఆధ్వర్యంలో విశేష అభిషేకము అలంకరణ చేశారు. అనంతరం దంపతుల సమక్షంలో అమ్మవారికి రాహుకాల సమయంలో అభిషేకం చేశారు. రాహుకాల సమయం నందు దంపతులచే అభిషేకాలు చేస్తే లోకం సుభిక్షంగా ఉంటుందని భక్తుల నమ్మకం దీంతో అభిషేకానికి విశేష స్పందన లభించింది. ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం భక్తులకు సేవలు అందించారు.

## కుప్పం మున్సిపాలిటీ అధ్యక్షుడుకి ఘనంగా సన్మానం



**కుప్పం, మేజర్న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ  అధ్యక్షులుగా ఎన్నికైన కాణిపాకం వెంకటేష్ ను కొత్తపేట తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. కుప్పం కొత్తపేట ఇంచార్జ్ ముఖేష్ (అప్పు) ఆధ్వర్యంలో కాణిపాకం వెంకటేష్ ను సాలువా కప్పి గజమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుప్పం కొత్తపేట తెలుగుదేశం పార్టీ నాయకులు 15వ వార్డు పార్టీ అధ్యక్షులు సుకుమార్, ఉపాధ్యక్షులు హరినాథ్ గౌడ్, బూత్ కన్వీనర్లు కృష్ణ, మురళి, సురేష్  పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల తనిఖీ



**పలమనేరు, మేజర్ న్యూస్:** మండలంలోని ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డి.ఎస్.పి మల్లికార్జునరావు తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఎరువుల నిల్వలను పొందుపరుస్తున్న బిల్లుల ను స్టాక్ బుక్, బ్యాలెన్స్ గ్రౌండ్ బ్యాలెన్స్ ను పరిశీలించడ మైనది. ముందస్తు అనుమతి లేని ఎరువులను 20 ఎం.టీ. ఎస్ రూ :5,30. 000 విలువగల నిలుపుదల చేయడం జరిగింది. ఇందులో భాగంగా స్థానిక బాలాజీ ట్రేడర్స్, నాగ లింగయ్య అండ్ సన్స్, మన గ్రోమోర్, నందు వ్యవసాయ అధికారులతో తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. తనిఖీ నిర్వహించిన అధికారులు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిఎస్పి మల్లికార్జునరావు, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఏవో రామాంజనేయరెడ్డి, జిఎస్టి ఆఫీసర్ ఎల్ వి సుబ్రహ్మణ్యం, పలమనేరు ఏవో సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ ప్రొడక్షన్స్ కుసంబంధించి రూ.18 లక్షలు నగదు స్వాహ



**నాయుడుపేటటౌన్ ,మేజర్ న్యూస్ :** పట్టణంలోని రెండు థియేటర్లను లీజు తీసుకుని ఉన్న సురేష్ ప్రొడక్షన్స్ సంబంధించి రూ.13 లక్షలు నగదు స్వాహ అయి నట్లు ఆ సంస్థ నిర్వహకులు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణంలోని శ్రీవేంకటేశ్వర, సీఎస్ తేజ థియేటర్లకు సంబం దించి బ్యాంక్కు నగదు లావాదేవీలు జరిపే సాయి అనే వ్యక్తి గత మూడు నెలలుగా బ్యాంకు నగదు తక్కువగా చెల్లిస్తు సుమారు రూ 13 లక్షల వరకు స్వాహ చేసినట్లుగా గుర్తించారు. థియేటర్లకు సంబంధించి వసుళ్లు చేసిన నగదును ప్రతి రోజు బ్యాంక్లో లో జమ చేస్తారు. ఉదాహర ణకు బ్యాంక్కు 1,60,700 చెల్లించాల్సి ఉండగా బ్యాంక్లో 60,700 చెల్లించి ఆ రశీదులో 60,700 పక్కన 1 పెట్టి సంస్థ కు మోసం చేసినట్లుగా సురేష్ వరకు స్వాహ చేసినట్లుగా గుర్తించారు. థియేటర్లకు సంబంధించి వసుళ్లు చేసిన నగదును ప్రతి రోజు బ్యాంక్లో జమ చేస్తారు. ఉదాహర ణకు బ్యాంక్కు 1,60,700 చెల్లించాల్సి ఉండగా బ్యాంక్లో 60,700 చెల్లించి ఆ రశీదులో 60,700 పక్కన 1 పెట్టి సంస్థ కు మోసం చేసినట్లు గా సురేష్ ప్రోడక్షన్ సంస్థ అకౌంటెట్లు గుర్తించారు . ఈ మేరకు జరిగి న మోసంపై పోలీసుకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేస్తున్నారు. ఈ మోసానికి పాల్పడిన సాయి అనే వ్యక్తి పట్టణం లోని బంగారు నగలు తాకట్టుపెట్టుకునేఓ సంస్థకు రూ1 లక్ష వరకు మోసం చేసినట్లుగా పోలీసులకు ఫిర్యాదు చేసి ఉన్నారు. ఈ విషయమై సీఐ బాబి దర్యాప్తు చేస్తున్నారు.

## కాలువ ఏర్పాటుకు ఆక్రమణల తొలగింపు



**చౌడేపల్లి రూరల్, మేజర్న్యూస్:** మేజర్ పంచాయతీ అయిన చౌడేపల్లి బస్టాండ్ నందు గల కాలువను ఏర్పాటు చేయడానికి ఆక్రము లను తొలగించారు. శుక్రవారం స్థానిక బస్టాండ్ నుంచి ఎంపీడీవో కార్యాలయం వద్ద వరకు కాలువను ఏర్పాటు చేసేందుకు అధికారులు ఆదేశించారు.

## స్వస్థనారి స్వాస్తక్ పరివార్

**గుడిపాల, మేజర్ న్యూస్:** స్వస్థ నారి శ్వాసక్త్ పరివార్  కార్యక్రమం వసంతపురం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో ఈరోజు కార్యక్రమం జరిగినది 19/9/25 తేదీన, వసంతపురం సర్పంచ్ రజిని, డాక్టర్ సంధ్య మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది.  ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సుంద రేషన్ , బాలసూరి నారాయణ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, కృష్ణ, చంద్రశేఖర్, సెల్వి, ఉమామహేశ్వరి, స్వప్న సుజమా, ఆశలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క ఉద్యోగి ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకే విధులు నిర్వహించాలి

**బీఎల్ఓలు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ జాగ్రత్తగా నిర్వహించాలి**

**జిల్లా ఎన్నికల సహాయ అధికారి డీఆర్ఓ మోహన్‌కుమార్**



**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఓటరు సమగ్ర వివరణ ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ పారదర్శకంగా నిర్వహించాలి అని డిఆర్ఓ కే మోహన్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం చిత్తూరు పట్టణంలోని నాగయ్య కళాక్షేత్రంలో జిల్లా పరిధిలోని చిత్తూరు, నగరి, పూతలపట్టు, జీడి నెల్లూరు నియోజకవర్గాలకు సంబంధించిన, నియోజకవర్గ ఎన్నికల అధికారులతో, నియోజకవర్గం లోని సహాయ ఎన్నికల అధికారులతో, ఎన్నికల డిప్యూటీ తాహ సిల్దారులతో, బిఎల్ఓలతో, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ఆఫ్ ఎలక్ట్రోల్ డేటా అనే అంశంపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగిరి ఆర్డీఓ అనుపమ, చిత్తూర్ ఆర్డీఓ శ్రీనివాసులు నాయుడు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, చిత్తూర్ మున్సిపాలిటీ కమిషనర్ నరసింహప్రసాద్‌లు పాల్గొన్నారు. డీఆర్ఓ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఓటరు సమగ్ర సవరణ పక్రియను అమలు చేసే ఆలోచనలో భారత ఎన్నికల సంఘం ఉన్నది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఈ ప్రక్రియను దేశమంతటా చేపట్టాలని భారత ఎన్నికల సంఘం యోచిస్తుందని తెలిపారు. బిఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ధ్రువీకరణ చేస్తారు. ఓటర్ పుట్టిన ప్రదేశం గురించి వివరాలను సేకరిస్తారు వయోజనులకు ప్రతి ఒక్కరికి ఓటు కల్పించాలని భారత ఎన్నికల సంఘం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు మరియు తొలగింపులను చేపట్టడానికి ఎన్నికల సంఘం చేపట్టే ఇది ఒక ప్రత్యేక డ్రైవ్ అని తెలిపారు, సాధారణంగా ఎన్నికలకు ముందు ఈ రకమైన రివిజన్ జరుగుతుందని తెలిపారు. భారత రాజ్యాంగంలోని 324వ అధికరణం ఎన్నికల సంఘం విధులు అధికారాలను వివరిస్తుంది. ఎన్నికల సంఘం ఒక స్వతంత్రమైన, రాజ్యాంగబద్ధమైన సంస్థ, రివిజన్ నందు అక్రమ వలసదారులను గుర్తించి తొలగించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని ఎన్నికల సిబ్బంది ప్రతి ఒక్కరు ఎలక్టర్స్ మ్యాపింగ్ ఓటరు సమగ్ర వివరణ -2002 ఎలక్టోరా రోల్స్‌లో 35 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న ప్రస్తుత ఓటర్లను ధృవీకరించండి జరుగుతుందని తెలిపారు. రాబోయే ఎస్ ఐ ఆర్ కోసం బీఎల్ఓల టేబుల్-టాప్ వ్యాయామానికి మద్దతు ఇవ్వడానికి వివరణాత్మక నివేదిక" కింద 35 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న ఓటర్ల జాబితాను కలిగి ఉన్న నిబంధన చేయబడింది. "పేరు", సాపేక్ష పేరు, సంబంధ రకం,. డేట్ అఫ్ బర్త్ ఆధారంగా శోధన కూడాప్రారంభించబడింది. పోలింగ్ స్టేషన్ల పంపిణీపై డిఈఓలు ఒకరితో ఒకరు సమన్వయం చేసుకోవాలి, 2002 పోలింగ్ స్టేషనులను 2025 పిఎస్‌లతో ఆ నియోజకవర్గాలతో జిల్లాల్లో సమన్వయం చేసుకోవాలి తెలిపారు ఈ కార్యక్రమంలో బిఎల్‌వోలు చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూర్ అర్బన్ ఎమ్మార్వో కులశేఖర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.





## నూతన పీఏసీ-5 భవనంలో టీటీడీ ఈఓ తనిఖీలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో నూతనంగా నిర్మించి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పీఏసీ-5 భవనంలో శుక్రవారం టీటీడీ ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్, టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరితో తనిఖీలు నిర్వహించారు. భవనంలోని హాళ్లు, అన్నప్రసాద వితరణ హాలు, కల్యాణకట్ట, మరుగుదొడ్లు, తదితర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సెప్టెంబర్ 25వ తేదిన పీఏసీ-5 భవనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారాచంద్రబాబు నాయుడు ప్రారంభిస్తుండటంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. భవనంలో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ యంత్రాన్ని పరిశీలించారు. ఈ తనిఖీల్లో ఈఓ వెంట సీవీఎస్వో మురళీకృష్ణ, ఎస్వీ సుబ్బ రాయుడు, సిఈ సత్య నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సురప్ప కసం తుడా లేఔట్ ఈ వేలంకు ప్రజల నుంచి విశేష స్పందన

**తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి రేణిగుంట హైవే పద్మావతి నగర్‌లోని సురప్పకసం తుడా లేఔట్ ఈ వేలంకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మీడియతో మాట్లాడారు. సురప్ప కాశంలోని మొత్తం 277 ఫ్లాట్లకు ఈ నెల 4వ తేదీ నుంచి 17వ తేదీ వరకు 13వ విడత ఈ వేలం నిర్వహించామన్నారు. ప్రజలనుంచి అనూహ్య స్పందన రావడంతో ఈ వేళలను ఈనెల 24 వరకు పొడి గించడం జరిగిందని పేర్కొన్నారు. గతలో ఎన్నడూ లేని విధంగా ఇప్పటివరకు 105 ఫ్లాట్లు అమ్మకం జరగగా సుమారు 39 కోట్ల రూపాయలు తుడాకు ఆదాయం లభించిందని తెలియజేసారు. పొడిగించిన సమయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తుడాపై నమ్మకం ఉంచి తుడా లేఔట్స్‌లో ఫ్లాట్స్ కొనుగోలు చేస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.




## సింగిల్ విండో చైర్మన్‌గా పామూరు శ్రీనివాసులు బాధ్యతల స్వీకరణ

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన పెనుమూరులోని సింగిల్‌విండో కార్యాలయంలో జనసేనపార్టీ మండల అధ్యక్షులు పామూరు శ్రీనివాసులు శుక్రవారం కార్యాలయ చైర్మన్‌గా బాధ్యతలను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ జనసేన పార్టీ జీడీనెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న, జనసేన పార్టీ చిత్తూరు జిల్లా గౌరవ అధ్యక్షులు లోకనాథం నాయుడు, టీడీపీ మాజీఎంపీపీ హరిబాబు నాయుడు పాల్గొన్నారు. అనంతరం సింగల్ విండో కార్యాలయం చైర్మన్‌గా శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ తనకు ఈ పదవి కల్పించిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కి, గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే థామస్‌కు, ఆంధ్రప్రదేశ్ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ జనసేన పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్నకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు ఆయనను ఘనంగా శాలవాలతో, పూలమాలతోసత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వైస్‌ప్రెసిడెంట్ మైలపూరి బాలకృష్ణ (బాలాజీ), జీకే ప్రసాద్, యూత్ ప్రెసిడెంట్ గురుప్రసాద్ ఉపాధ్యక్షురాలు రేణుక,ప్రధాన కార్యదర్శి నాగేంద్ర ప్రసాద్, శేఖర్, రాజు, బాలాజీ కార్యదర్శి దయ, హరి, మణికంఠ జనసేన నాయకులు శ్రీనివాసులు, వసంత్‌కుమార్, పార్ధ సారధి, సింగల్ విండో డైరెక్టర్ అబ్దుల్ సలాం, సింగల్ విండో సీఈఓ మురుగన్, జనసైనికులు, కూటమినాయకులు పాల్గొన్నారు.





## ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులో ఏడుగురికి 3 సంవత్సరాల జైలు

**ఒక్కొక్కరికి రూ.20వేలు చొప్పున జరిమానా**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో, ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి శుక్రవారం తీర్పు వెలువరించారు. ఈ కేసులో ఏడుగురు ముద్దాయిలకు 3 సంవత్సరాల జైలు శిక్ష ఒక్కొక్కరికి రూ. 20,000 చొప్పున జరిమానా (మొత్తం రూ. 1,40,000) విధించారు. తిరుపతి ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, ఐపీస్.,పర్యవేక్షణలో (కేసు క్రైమ్ నెంబరు 27/2016, బి.ఎన్. కండ్రిగ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైంది.) సబ్‌ఇన్స్పెక్టర్ డి. హేమంత్ కుమార్ రెడ్డి ద్వారా కేసు దర్యాప్తు జరిగి కోర్టులో సాక్ష్యాధారాలతో నిరూపించబడింది. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ సమర్థవంతమైన వాదనలతో, నిందితులకు శిక్షలు విధింపజేయగలిగారు. ముద్దాయిల వివరాలు (తంబి స్వామి కారణం మిట్ట గ్రామం, బి.ఎన్.కండ్రిగ మండలం, తిరుపతి జిల్లా) సమ్మిటి పెద్ద గురవయ్య, కారని రామయ్య, పిగిలి మోహన్, పిగిలి వెంకటయ్య, చెరివి శ్రీనాథ్, చెరివి రమణయ్య, వెంకటగిరి మునిరత్నం. ఈ కేసులో శిక్షలు విధించబడిన తరువాత, ముద్దాయిలను చిత్తూరు జిల్లా జైలుకు తరలించారు. తిరుపతి జిల్లా ఎస్పీ శఎల్. సుబ్బరాయుడు, ఐపీస్ మాట్లాడుతూ "అతి విలువైన సహజ సంపద అయిన ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేసే నేరస్తులకు ఇది ఒక హెచ్చరిక. అడవిలోకి అక్రమంగా ప్రవేశించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము" అని తెలిపారు.ఈ కేసులో న్యాయ ప్రక్రియ విజయవంతం కావడానికి సహకరించిన శ్రీకాళహస్తి నరసింహమూర్తి, బి.ఎన్. కండ్రిగ ఇన్స్పెక్టర్ తిమ్మయ్య సబ్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ నాయుడు, ఏఎస్ఐ ఏ.నారాయణమూర్తి పోలీస్ సిబ్బందిని ఆయన అభినందించారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

**గంగాధర నెల్లూరు నియోజకవర్గం :**
1.గంగాధర నెల్లూరు

**సూళ్లూరుపేట నియోజకవర్గం :**
1.తడ

**కె.సురేష్‌బాబు** (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

**ఎన్.లక్ష్మినారాయణ** (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## జీడి నెల్లూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తా

### డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



**ఎస్ఆర్‌పురం మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు అందిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ తామస్ కు హామీ ఇచ్చారు శుక్రవారం విజయవాడ లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని ప్రభుత్వవిప్ గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మర్యాదపూర్వకంగా కలిసారు అనంతరం జీడి నెల్లూరు నియోజకవర్గంలో అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉందని నియోజకవర్గ అభివృద్ధికి నిధులు అందించాలని డిప్యూటీ సీఎంని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కోరారు అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతుకు డ్రైనేజీ సిసి రోడ్లు పంచాయితీ అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని ఎమ్మెల్యే థామస్‌కు హామీ ఇచ్చారు. అలాగే చిత్తూరు తర్చూరు ఎక్స్ప్రెస్ హైవే పక్కన మూడు పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నానని డిప్యూటీ సీఎంకు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలపడంతో ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందించారు.

## డివిజన్ స్థాయిలో బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**పుంగునూరు మేజర్‌న్యూస్:** పట్టణంలోని నారాయణ స్కూలు వద్దగల ఎల్.ఆర్‌బ్యాడ్మింటన్ అకాడమీ మంజునాథ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులతో నిర్వహించిన పోటీలలో డివిజన్ స్థాయికి ఎంపికైన విద్యార్థులు అండర్ 14 లో విందశ్రీ నారాయణ స్కూల్ మౌనిక జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్, అండర్ 17లో లావణ్య జడ్పీహెచ్ఎస్ పుంగనూరు నిహారిక నారాయణ స్కూల్, బాలురు విభాగంలో అండర్ 14 పృథ్వి రెడ్డి నారాయణ స్కూల్ సీనియర్స్ విభాగంలో అండర్ 17లో ఎండి సుభాన్ డి ధీరజ్ నారాయణ స్కూల్ విద్యార్థులు డివిజన్ స్థాయికిఎంపికయ్యారని ఎల్ఆర్ బ్యాడ్మింటన్ అకాడమీ అధ్యాపకులు మంజునాథ్ తెలిపారు.



## మైనర్ బాలికపై హత్యాయత్నం చేసిన నిందితుడు అరెస్టు

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మండల పరిధిలో మైనర్ బాలికను వివాహం చేసుకొని, హత్యాయత్నం చేసిన నిందితుడు రాజేష్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసులు తెలిపిన వివరాలు మేరకు సుమారు 2 సంవత్సరాల క్రితం, కుప్పం మండలం, దానేగానూరు పంచాయితీ, బైరప్ప కొట్టాలు గ్రామానికి చెందిన 16 సం.ల మైనర్ బాలికను, ఆమె తల్లి అనుమతి లేకుండా బంధువు రాజేష్ తీసుకెళ్లి ప్రేమ వివాహం చేసుకున్నాడు.బాలిక గర్భవతిగా మారిన తర్వాత ఆమె తల్లి మైనారిటీ ముగిసే వరకు పుట్టింటిలోనే ఉండమని బాలికను పుట్టింటికి తెచ్చుకుంది.ఆమెకు 5 నెలల క్రితం కుమారుడు జన్మించాడు.బిడ్డ పుట్టిన తర్వాత 3వ నెల నుంచే నిందితుడు మైనర్ బాలికను కాపురానికి రావాలని ఒత్తిడి చేయడం ప్రారంభించాడు. బాలిక అంగీకరించకపోవడంతో, రాజేష్ అక్రమ సంబంధాల ఆరోపణలతో శారీరక, మానసిక వేధింపులు చేశాడు అని తెలిపారు. ఇలా వుండగా ఈనెల 17తేదీ బుధవారం తండ్రి పేరు సీతబైరప్ప, అప్పయప్ప, కొట్టాయంఫీడు గ్రామం, బాలనపల్లి పోస్ట్, క్రిష్ణగిరి జిల్లా, తమిళనాడు రాష్ట్రంకు చెందిన నిందితుడు రాజేశ్ తన ఊరి నుండి తన భార్య వద్దకు వచ్చి, బాలిక పై అక్రమసంబందం ఆరోపణలు చేసి, అదే రోజు మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో, రాజేష్ తన భార్యను చంపేయాలని, బాలికకు నోట్లో గుడ్డ దూర్చి అరవనీయకుండా చేసి, తల ముఖం, గొంతు, చేతులు, కాళ్లపై మచ్చుకత్తితో విచక్షణా రహితంగా నరికి తీవ్రమైన రక్త గాయాలు చేసి, పారిపోయినాడని తెలిపారు. గాయపడిన బాలికను 108 అంబులెన్స్ ద్వారా కుప్పం ఏరియా హాస్పిటల్‌కు తరలించగా అక్కడ నుండి అత్యవసర చికిత్సకు పిఇఎస్ హాస్పిటల్‌కు కుటుంబ సభ్యులు తరలించినట్లు తెలిపారు. ప్రస్తుతం బాలిక కుప్పం పిఇఎస్. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నదన్నారు. ఈ విషయం పై బాదితురాలి తల్లి లక్ష్మీదేవి స్టేట్ మెంట్ మేరకు కుప్పం అర్బన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. కుప్పం సబ్–డివిజనల్ పోలీసు అధికారి అయిన పీ.పార్థసారది కేసు దర్యాప్తు చేసి, కుప్పం టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పీ.శంకరయ్య, యస్.ఐ, ఇ.బాబు, సిబ్బందితో కలిసి శుక్రవారం ఉదయం కుప్పం పట్టణంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద నిందితుడు రాజేష్‌ను అరెస్ట్ చేయడమైనదనీ తెలిపారు.



## స్వస్తినారీ స్వశక్తి పరివార్



**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వస్థనారీ సశక్త్ పరివార్ అభియాన కార్యక్రమాన్ని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్రరెడ్డి చావాలి పంచాయతీలోని ప్రభుత్వ పాఠశాలలో రిబ్బన్‌కటింగ్ చేసి ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెళ్లకూరు వైద్యాధికారి డాక్టర్ జితేంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో మహిళలకు రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ స్క్రీనింగ్, గర్భిణీలకు ప్రసూతి సంబంధిత పరీక్షలు వంటి వైద్య సేవలు అందించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, బాల్య సంరక్షణ, శిశు ఆహార పద్ధతులపై అవగాహన కల్పించారు.

## పీఎంఎఫ్ ఎంఈ పథకం-ఒక వరం లాంటిది






**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** పీఎం ఎఫ్ఎంఈ పథకం ఒక వరం లాంటిదని దీన్ని స్వయం సహాయక సంఘ సభ్యులు, రైతు సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని చిత్తూరు డిఆర్డిఏ పిడి శ్రీదేవి తెలిపారు. శుక్రవారం చిత్తూరు డిఆర్డిఏ సమావేశం మందిరంలో వ్యవసాయ వ్యవసాయ అనుబంధ ఉత్పత్తుల పై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పిడి మాట్లాడుతూ ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం సంఘ సభ్యులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి ఈ పథకం ఎంతో దోహదపడుతుందన్నారు. వ్యవసాయం దాని అనుబంధ శాఖలపై అవగాహన ఉన్న ప్రతి ఒకరు ఈ పథకాన్ని వినియోగించుకోవచ్చని చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ వ్యాపారానికి అన్ని విధాలుగా తోడ్పాటు అందించి ఆధునిక సాంకేతితో సంఘటితరంగాల్లో వ్యాపారస్తులుగా నిలబెట్టడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. జిల్లా టమోటా, మామిడి, బెల్లం జామ తదితర ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అణువైన ప్రాంతమని. దీన్ని దృష్టిలో ఉంచుకుని చిన్న తరహా పరిశ్రమ ఏర్పాటుకు ముందుకు రావాలన్నారు. ఈ పథకం ద్వారా యూనిట్ వ్యయంలో లబ్ధిదారుల వాటా 10 శాతం పెట్టుబడిగా పెడితే ప్రభుత్వం బ్యాంకు ద్వారా 90 శాతం రుణ సౌకర్యం కల్పించడంతో పాటు 35 శాతం సబ్సిడీ రూపంలో అందిస్తుందన్నారు. అలాగే ఈ వ్యాపారానికి సంబంధించి ఆధునిక పద్ధతులు, పరికరాలు వినియోగం, తదితర రంగాల్లో శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున ఈ రంగాలపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. హార్టికల్చర్ డిడి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మధ్య తరహా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు మంచి అనువైన వాతావరణం ఉందని, దీన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందించే ప్రోత్సాహాలను అందిపుచ్చుకొని యూనిట్లు ఏర్పాటు చేస్తే లాభదాయకంగా ఉంటుందన్నారు. ఇందుకు తమ శాఖ ద్వారా సంపూర్ణ సహకారాలు అందిస్తామన్నారు. ప్రోసెసింగ్ పరిశ్రమల స్థాపన, ప్రభుత్వపరంగా చేయూత, మార్కెటింగ్, ఆధునిక పద్ధతులు పరికరాలు వినియోగం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రతినిధి మ్యాజ్యూస్, డిపిఎం రవికుమార్, ఏపీఎం మధు, ఏపీఎం సుబ్బా రెడ్డి, ఏపీఎం గోపాల్ రెడ్డి, ఏపీఎం హేమ పలువురు స్వయం సహాయక సంఘ సభ్యులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలుపై అసెంబ్లీలో చర్చించాలి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్లు విడుదల చేయాలి అని ఏఐఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. వైద్య విద్యను ప్రైవేటీకరణ ఆపాలి అని అసెంబ్లీలో చర్చించాలని కోరారు. ఉన్నత విద్యకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలి అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కొరకు ఎన్నికలలో విద్యార్థులకు విద్యారంగానికి ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో చర్చించి వాటి పరిష్కారం కోసం మార్గం చూపాలని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలలో భాగంగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కొగిలి మునిచందు, శ్రీకాళహస్తి నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు అభి, శివ మాట్లాడుతూ ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లో విద్యార్థుల కష్టాలు తీరుస్తాం విద్యార్థులకు ఏ కష్టాలు కూడా ఉండవు వారికి అండగా నేనుంటానని హామీ ఇచ్చిన నారా లోకేష్ అవి అమలుపరచకుండా రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడుపుతున్నారని మండిపడ్డారు సూపర్ హిట్ సుపరిపాలన అంటూ సంబరాలు చేసుకుంటున్నారు కానీ విద్యార్థుల కష్టాలు తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్లు ఫీజు



రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేయక గత అసెంబ్లీ సాక్షిగా విడుదల చేసిన 600కోట్లు కేవలం పేపర్ ప్రకటనకే పరిమితమైంది తప్ప ఏ ఒక విద్యార్థి ఖాతాలో జమ కాలేదని మండిపడ్డారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించే వాటి పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చి అనంతరం చలో సీఎం కార్యాలయం ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ముఖేష్ ,చైతు, సల్మాన్, షాహిద్, హనీ, చరణ్ పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి కూటమి నేతలలో నిరుత్సాహం, దేవస్థానం చైర్మన్‌గిరి దక్కలేదని ఆవేదన




**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రముఖ శివాలయం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి జనసేన పార్టీకి ఖరారు కావడంతో ఆశలు పెట్టుకున్న తెలుగుదేశం, బిజెపి శ్రేణులకు నిరాశ మిగిలింది. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నీ ప్రయత్నాలు చేసి చివరకు విరమించుకున్నారు. తన అనుచరుడు రంగనేని చెంచయ్య నాయుడుకు పెంచాలని అనేక ద పాలు ముఖ్యమంత్రి నారా లోకేష్ లను పలు దపాలు కలవడం జరిగింది. అదే పదవి కోసం తెలుగుదేశం పార్టీలో రెడ్డివారి గురవారెడ్డి, గుమ్మడిపూడి దశరథచారి వారి ప్రయత్నాలు వారు కొనసాగించారు. చివరకు కూటమి పొత్తులో భాగంగా జనసేన పార్టీకి కేటాయించడం జరిగింది. ఈ పరిణామాలతో శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టి అసలు పెట్టుకున్న నాయకులలో నిరాశాలు మిగిలాయి. బిజెపిలో ఆశలు పెట్టుకున్న కొంతమందికి నిరాశ మిగిలింది. ఈ పరిణామాలతో శ్రీకాళహస్తి నియోజకవర్గం కూటమి నాయకులలో విభేదాలకు కారణమయ్యింది. పార్టీలకు కష్టపడి పనిచేసి కోరుకున్న పదవి రాలేదని నిరాశాలకు గురవుతున్నారు. రాబోయే కాలంలో కూటమి నేతలలో నిరుత్సాహం పెరిగి ఎత్తుకు పయేత్తు వేసే పనిలో నిమగ్నమై అయ్యారని తెలుస్తుంది. కష్టకాలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కొరకు కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు న్యాయం జరగలేదని ఆవేదన చెందుతూ ఉన్నారు. శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ గిరి కొరకు మొదటినుండి ఆశలు పెట్టుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులకు మొండి చెయ్య మిగిలిందని, ప్రజాసవ చేసిన ఫలితం లేదని ఆవేదన చెందుతూ లోలోపల మదన పడుతూ ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధిష్టానం నిజమైన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## పుంగనూరు ఎంపీడీఓగా అప్పాజీ

**పుంగనూరు మేజర్‌న్యూస్:** పట్టణంలోని మండల కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీఓగా అప్పాజీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

## పోషకాహారం ప్రాముఖ్యత పై అవగాహన కలిగి వుండాలి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** పోషకాహారం ప్రాముఖ్యత పై అవగాహన కలిగి వుండాలని



పులిచెర్ల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ వాణిశ్రీ దేవి తెలిపారు. రొంపిచెర్ల మండలంలోని, రొంపిచెర్ల గ్రామపంచాయతీ వార ణాసివారిపల్లి అంగన్వాడీ కేంద్రంలో 8 వ జాతీయ పోషణ మాసం కార్యక్ర మాలు సీడీపీఓ ఆధ్వర్యం లో నిర్వహించారు. మాట్లాడుతూ స్వస్థ నారి – స్వశక్తి అభియాన్‌లో భాగంగా గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు, ఆహారపు అలవాట్లు, పోషకాహారం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. 0 నుండి 6 సంవత్సరాల పిల్లలకు వయసుకు తగ్గట్టుగా ఎత్తు, బరువు కొలిచి పోషణ స్థితి అంచనా వేయడం జరిగిందన్నారు. వైద్య సిబ్బందికి రెఫర్ చేయడం జరిగిందన్నారు. సమతుల్య ఆహారం తీసుకోవాలని, శరీరక శ్రమ పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శిరీషా, ఏఎన్‌ఎం సితార, అంగన్వాడీ టీచర్‌లు లక్ష్మీదేవి, లావణ్య, సంపత్ కుమారి, హసీనా పాల్గొన్నారు.



## నందీశ్వరునికి ప్రత్యేక పూజలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని డిఆర్‌ఎన్ కండ్రిగ గ్రామ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండ మల్లీశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం నందీశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ప్రదోషకాల పూజ సందర్భంగా ఏకకాలంలో కొండమల్లీ శ్వర స్వామికి, నందీశ్వరునికి ప్రత్యేక పూజలు, విశేష అభిషేకములు, అలంకరణ, హారతి కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు నందీశ్వరుని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## విరూపాక్షి మారెమ్మకు ప్రత్యేక పూజలు



**పుంగనూరు మేజర్‌న్యూస్:** ప్రైవేట్ బస్టాండ్ సమీపంలోని వెలసియుండు విరూపాక్షి మారెమ్మ ఆలయంలో శుక్రవారం అమ్మవారికి గంధం, కుంకుమ,వివిధ రకాల సుగంధ ద్రవ్యాలు, అభిషేకాలు నిర్వహించి , వివిధ రకాలపుష్పాలతో అలంకరించారు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు.

## పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల 1 అంగన్వాడీ కేంద్రంలో 8వ జాతీయ పోషణ మాసం కార్యక్రమాలు సీడీపీఓ ఆధ్వర్యంలో నిర్వహించారు. మాట్లాడుతూ స్వస్థ నారి – స్వ శక్తి అభియాన్ లో భాగంగా గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు, ఆహారపు అలవాట్లు, పోషకాహారం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. 0 నుండి 6 సంవత్సరాల పిల్లలకు వయసుకు తగ్గట్టుగా ఎత్తు, బరువు కొలిచి పోషణ స్థితి అంచనా వేయడం జరిగిందన్నారు. వైద్య సిబ్బందికి రెఫర్ చేయడం జరిగిందన్నారు. సమతుల్య ఆహారం తీసుకోవాలని, శరీరక శ్రమ పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శిరీషా, ఏఎన్‌ఎం సుజాత, అంగన్వాడీ టీచర్ అలివేలమ్మ పాల్గొన్నారు.



# తిరుపతిలో మద్యం బాబులపై కఠినమైన చర్యలు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి తిరుపతి లీలామహల్ జంక్షన్ వద్ద ముగ్గురు యువకులు మద్యం మత్తులో ఇద్దరు మహిళలను వేధించిన ఘటన వెలుగులోకి వచ్చింది.స్థానికుల సమాచారంతో అలిపిరి పోలీస్ స్టేషన్ సిబ్బంది వెంటనే స్పందించి, అక్కడికి చేరుకొని ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై క్రైమ్ నంబర్ 344/2025 కింద కేసు నమోదు చేసి, భారతీయ శిక్షాస్మృతి సెక్షన్లు 118(1), 115(2), 324(4) %తీ/ష% 3(5) ప్రకారం కేసు నమోదు. అభ్యంతరకర ప్రవర్తనకు పాల్పడిన ముగ్గురు యువకులు ు చందు, హరి, శివ ు పోలీసులు అదుపులోకి తీసుకుని కఠినమైన కౌన్సెలింగ్ ఇచ్చారు. అదేవిధంగా ప్రజా శాంతి భంగం మళ్లీ చేయకుండా 5,00,000 బాండ్‌పై మేజిస్ట్రేట్ సమక్షంలో బైండోవర్ చేసారు. తిరుపతి జిల్లాలో మహిళలను వేధించడానికి ఎవరైనా ప్రయత్నిస్తే, అలాంటి వారినిఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబడరు. కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా పోలీసులు ప్రతి క్షణం పహారా కాస్తారు. తప్పు చేసే వారు ఎవరైనా సరే చట్టం ముందు నిలబడాల్సి ఉంటుందని హెచ్చరించారు.ప్రజా భద్రత కోసం తిరుపతి జిల్లా పోలీస్ వ్యవస్థ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉందని, సమాజ శాంతికి భంగం చేయాలనుకునే వారందరిని చట్టప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ పేర్కొన్నారు.

# ప్రపంచం, మానవాళి రక్షణకు ధ్యాన ఒక మార్గం : రమ్యానందభారతీ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ధ్యాన మార్గం తరతరాలుగా, యుగయుగాలుగా మన ధర్మాన్ని, దేశాన్ని, ప్రపంచాన్ని, మానవాళిని రక్షణకు ఒక వరం వంటిదని, మానవాళి ధ్యాన మార్గంలో పయనించి ఆధ్యాత్మిక ఆరోగ్య సమాజ స్థాపనలో భాగస్వాములు కావాలని శ్రీశక్తి పీఠాధీశ్వరి రమ్యానంద భారతీ స్వామిని ఉద్ఘాటించారు. విశ్వశాంతిని ఆకాంక్షిస్తూ పీఎంసీ ఆధ్వర్యంలో మహతి కళాక్షేత్రంలో చేపట్టిన ధ్యాన మహాయజ్ఞం శుక్రవారంతో నాల్గవ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమా నికి ముఖ్య వక్తగా ఆమె పాల్గొని ప్రసంగించారు. దేవతలు, రుషులు, మనుషులు కూడా ధ్యాన మార్గాన్ని అనుసరించారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ దేవతలను మన మనసులో నిలుపుకొని ధ్యాన మార్గాన్ని అలంభిస్తే దేవతలు మనకు సాక్షాత్కరిస్తారని తెలియజేశారు. దీనికి ముందు ధ్యాన గురువులు ధ్యాన సాధన సాగింది. అనంతరం అఖండ సామూహిక మౌన ధ్యానం చేపట్టారు. తర్వాత పిరమిడ్ ఆస్థాన విద్యాంసులు వయోలిన గణేష్ బృందం ప్రదర్శించిన సామూహిక అఖండ సంగీత నాద ధ్యానంలో విశేష సంఖ్యలో ధ్యానులు పాల్గొని ధ్యానం చేశారు. అనంతరం తినేత్ర పిరమిడ్ ధ్యాన కేంద్రం పిరమిడ్ మాస్టర్లు ప్రదర్శించిన కోలాటం ఆకట్టుకుంది. అనంతరం సీనియర్ పిరమిడ్ మాస్టర్ శివ, డి.సతీష్ జ్ఞాన సందేశమిస్తూ పిరమిడ్ అంటే



పరమాత్ముడి భౌతిక దేహమని తెలిపారు. ధ్యానం చేస్తే అజ్ఞానాన్ని దగ్ధం చేస్తుందని తెలిపారు. మనుషులలో ఆలోచనల్లో సానుకూల మార్పులు తీసుకొచ్చేందుకు యోగులు, పత్రీజీ వంటి వారు ధ్యాన మార్గాన్ని తీసుకొచ్చారని తెలిపారు. ప్రపంచం మొత్తం ప్రేమ జగత్ కావాలన్నదే పీఎస్‌ఎస్‌ఎం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎంసీ ఈడీ సేత్ భాలకృష్ణ, ఎండీ ఆనంద్కుమార్, పలువురు పిరమిడ్ మాస్టర్లు. ధ్యానులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో చర్చించాలి



ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఏఐఎస్ఎఫ్ నిరసన



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలుపై అసెంబ్లీలో చర్చించి వాటి పరిష్కారం కోసం మార్గం చూపాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర పిలుపుమేరకు శుక్రవారం ఆర్డీవో వద్దు నిరసన చేపట్టారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి, తిరుపతి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉదయ్ కుమార్, ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఒక్క హామీ కూడా నెరవేర్చుకో పోవడం దారుణమని మండిపడ్డారు. విద్యార్థులకు అండగా ఉంటామని మాట ఇచ్చి మంత్రి నారా లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడుపుతున్నారని మండపడ్డారు. సూపర్ హిట్ సుపరిపాలన అంటూ సంబరాలు చేసుకుంటున్నారు. కానీ విద్యార్థుల కష్టాలు తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లోని 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేయక గత అసెంబ్లీ సాక్షిగా విడుదల చేసిన 600 కోట్లు కేవలం పేపర్ ప్రకటనకే పరిమితమైంది తప్ప ఏ ఒక విద్యార్థి ఖాతాలో జమ కాలేదని మండిపడ్డారు. వైద్య విద్యను ప్రైవేటీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పడిందని పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే పద్ధతులలో పిపిపి విధానం తీసుకువచ్చి పేద మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను అందరిని ద్రాక్షలాగా ప్రైవేట్ పరం చేస్తా ఉందని మండిపడ్డారు. యువ గళం పాదయాత్రలో మన ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీను అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ ఆన్లైన్ విధానాన్ని రద్దు చేసి ఆఫ్లైన్లో నిర్వహించాలని అది కూడా ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ మార్చ్‌లో కంప్లీట్ అయితే సెప్టెంబర్‌లో నోటిఫికేషన్ ఇస్తే ఏ విద్యార్థి డిగ్రీ చేరుతారు అని ప్రశ్నించారు. డిగ్రీలో విద్యార్థులు లేకపోతే ఉన్నత చదువులకు వెళ్లడానికి ఎవరు వెళ్తారు అని మండిపడ్డారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించే వాటి పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చి అనంతరం చలో సీఎం కార్యాలయం ముట్టడిస్తామని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులు మంత్రులు ఏ జిల్లాలో పర్యటించిన కూడా ఆ జిల్లాలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు తమను నిలదీస్తారన్నారు. అనంతరం ఆర్డిఓకి విద్యార్థుల సమస్యలపై వినతి అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఆఫీస్ బేరర్స్ హరికృష్ణ, మోహన్, ఓంరాజ్, వినయ్ నగర నాయకులు గ్రేస్, పవన్, లోకేష్, హరీష్, నాని, అశోక్ పాల్గొన్నారు.